Phone: 27354 Regd. No. HNL 18

...ర్యుడు అస్తమించాడు!

గాదో ఒక్కడిగా తప్ప అటువంటి వ్యక్తిని వ్యక్తిత్వాన్ని చూడలేము మనం. ఆయనలో ఏదో దివ్యత్వం ఉంది


...మాలాస్వీకారం చేసివుండిన రాజీవ్ ...న ఎన్టీఆర్ (ఫైల్ ఫోటో)

ఉండొచ్చు. అది వస్తుతః సిద్ధించిందైనా కావచ్చు; కఠోర పరిశ్రమతో, కఠిన శ్రమ శక్తితో తాను స్వయంగా నిర్మించుకొన్నదైనా కావచ్చు. అందరి వంటి మనిషి మాత్రం కాదు రామారావు గారు. మానవ రూపంలోని మహామాన్విత శక్తి ఆయన. ఉత్తుంగ తరంగాలతో ఎగసిపడే కడలి వంటి హృదయం ఆయనది. దాని లోతు తెలుసు కోవడం అసాధ్యం. గలగల పారే గోదావరి, బిరబిర పరుగిడే కృష్ణమ్మలలో ఉన్నంత గాంభీర్యం. నిండు దనం వ్యక్తిత్వ వైశిష్ట్యం ఆయనలో దర్శించ వచ్చు మనం.

దాదాపు అర్థ శతాబ్దం పాటు రామారావు గారు అశేష ఆంధ్ర జనావళిని శాసించారు. తన కనుచూపుతో కదిలించారు; వేలు సైగతో పరవళ్లు త్రొక్కించారు; కొంటె చూపుతో పరవశింప చేశారు; తను కేక వేస్తే లక్షలాది జనం నేల ఈనినట్లు వీధుల్లో గుమి కూడినారు; చేతి విన్యాసాలు వల్లార్చు; తన రూపు కన్పిస్తే మైకం కమ్మినట్లు ప్రవర్తించారు; తాను కోట్లాది మంది గుండెలలో గుడి కట్టుకొని నివసించారు; జన హృదయాధినేతగా భాసించారు; ప్రజల ఆరాధ్య దైవంగా ప్రకాశించారు.

నటుడుగానే జగద్విఖ్యాతుడు. జన హృదయ చోరుడు రామారావు గారు. చిత్ర సీమలో రారాజుగా వెలుగొందారు. నటనలో - అది పౌరాణికం కాని, జానపదం కాని,


జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

సాంఘికం కాని, క్రైం చిత్రం కాని, చారిత్రక చరితం కాని, మరేదైనా కాని ఆయనకు సాటి, పోటీ అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ లేరు. ఆంధ్ర దేశంలో భారత, భాగవత, రామాయణాది పురాణాలు; శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, రావణుడు, దుర్యోధనుడు, కర్ణుడు, అర్జునుడు వంటి పౌరాణిక పాత్రలు అంతగా ప్రాచుర్యం పొందడానికి కారకులు ఎన్టీఆర్ అనడం అతిశయోక్తి కాదు. రాముడు, కృష్ణుడులను ఊహించు కొంటే తెలుగు వారి మదిలో మెదిలేది రామారావు రూపమే. అంతగా ఆ పాత్రలకు జీవం పోయారాయన. లవకుశ చూస్తున్నంత సేపూ తెర మీద ఎన్టీఆర్ నటనను వీక్షిస్తున్నామన్న భావన కలుగదు; ఆ శ్రీరామ చంద్రుణ్నే దర్శిస్తున్న భ్రాంతి కలుగుతుంది. ఎందరు నటులకు సాధ్యమా అద్భుత కళా నైపుణ్యం?

రావణా సురుడు, దుర్యోధనుడు వంటి ప్రతి నాయక పాత్రలకు ఉదాత్తతను, వారి పట్ల జనంలో సానుభూతిని పెంచింది రామారావు గారి నటనే! తన మనోభిప్రాయాల కనుగుణంగా ఆయా పాత్రలను మలచి, పురాణాలలో వారికి జరిగిన అపచారాన్ని తొలగించి, వారి ప్రతి నాయకత్వానికి గల కారణాలను విశ్లేషించి, కథగా రూపొందించి, అదే నిజమైన పురాణంగా జనం చేత మెప్పించిన ఘనుడాయన. పండితులు, ఛాందస వాదులు ఈ ధోరణిని నిరసించినా లెక్క చేసే వారు కాదు. తానే చండ శాసనుడిగా ప్రవర్తించే వారు. ఆయన ఎదుట నిలబడి మాట్లాడ డానికి కొమ్ములు తిరిగిన సినీ యోధులే గడగడ వణికే వారంటే అత్యుక్తి కాదు. తను చెప్పిందే జరిగి తీరాలని పట్టుబట్టి శాసించి, సాధించే వారు.

ఆ నిరంకుశత్వం, ఆ జన సమ్మోహనా పరత్వం, ఆ పాండిత్య ప్రకర్షత్వం, ఆ ఉచ్ఛారణా గాంభీర్యం, ఆ హృదయ వైశాల్యం, ఆ నిర్భీతి, ఆ పట్టుదల, ఆ దీక్ష, ఆ దక్షతలన్నీ ఆయన తోటి ఆయన రాజకీయ జీవితంలోనూ ప్రవేశించాయి. ఆంధ్ర దేశం అత్యంత దుర్భర రాజకీయ దగుల్బాజీ పోకడలతో పతనమౌతుండిన చారిత్రక సంధి సమయంలో రాజకీయ అరంగేట్రం చేశారాయన. అనాటికి కాంగ్రెస్‌కు రాష్ట్రంలో ప్రత్యామ్నాయం లేదు. ఆ ధైర్యంతో కాంగ్రెస్ వారలు, నాయకులు రాజకీయాన్ని భ్రష్టు పట్టించారు. అవినీతి వెయ్యి తలలుగా, వెర్రి తలలుగా వికటాట్ట హాసం చేస్తూండింది. పదవుల ప్రాకులాటలో కాంగ్రెస్ నాయకులు బానిసలుగా, ఆర్భాటం గాళ్లుగా మారిపోయి ఢిల్లీ వీధులలో ఆంధ్రుల పరువు మంట గల్పుతుండినారు. పరమ రోతగా, జుగుప్సాకరంగా ఉండిండి పరిస్థితి. ఆ దశలో, ఆ స్థితిలో ఎన్టీఆర్ రంగ ప్రవేశం ఒక మహా ప్రభంజనం వలె పుట్రూత దాల్చింది. ఆంధ్రుల ఆత్మ గౌరవం నినాదంతో ఆయన తెలుగు తేజాన్ని విశ్వ వ్యాపితం చేశారు. ఆయనలో జనం ఒక రక్షకుడ్ని, ఒక పరిపాలకుడ్ని, ఒక పేదజన బాంధవుడ్ని వీక్షించారు. కాంగ్రెస్ వారులను నామ రూపాల్లేకుండా నాశనం చేసి ఆయన నిలబెట్టిన పూచిక పుల్లను సైతం ఘనతర మెజారిటీతో గెల్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఒక రాజకీయ ప్రళయం


పదవిలో వున్నా అటువంటి నేతలతో జనం ముందుకు రావడానికి సంకోచించే వారు కారు.

సృష్టించారు; తుఫాన్ గాలులు పుట్టించారు.

1982 లో జరిగింది అద్భుతం. అనాటి నుంచి మరణించే వరకు పద్నాలుగేళ్ల పాటు రామారావు గారు తెలుగు రాజకీయాలను సినిమాల నటనే శాసించారు. అధికారంలో ఉన్నా...

కొరవ 7 పేజీలో

హవాలా అంటే ఏమిటి?

హవాలా అంటే అనధికార ధన మార్పిడి ప్రక్రియ. ప్రభుత్వ అనుమతి లేని బ్యాంకింగ్ కార్యకలాపం అనవచ్చు. ఒక దేశం నుంచి మరో దేశానికి డబ్బు పంపడం ఈ ప్రక్రియ కార్యకలాపం. అమెరికాలోనే, దుబాయ్‌లోనే, జపాన్‌లోనే, సింగపూర్‌లోనే మరో దేశంలోనో వుండే వారు భారత దేశంలో వుండే తమ స్నేహితులకు, బంధువులకు, వ్యాపార భాగస్వాములకు డబ్బు పంపడం; లేదా దేశంలో ఇక్కడి వారు ఇతర దేశాల్లోని వారికి డబ్బు పంపడమే హవాలా అంటే! వ్యాపార వర్గాల్లో ఇది చాలా సాధారణ విషయం. చాలా పాత విధానం కూడా! గత పాతిక, ముప్పయి సంవత్సరాల నుంచి ఈ కార్యకలాపం దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ జరుగుతూంది. నెల్లూరులో కూడా జరుగుతున్నట్లు పై నుంచి కొందరు వ్యక్తులు హవాలా వ్యాపారం చేస్తున్నారు. ఒక దేశం నుంచి ఇంకొక దేశానికే కాక, దేశంలోని వివిధ నగరాలు, రాష్ట్రాల మధ్య కూడా ఈ వ్యాపారం నడుస్తుంటుంది.

ఒక వ్యాపారస్తుడు, లేదా విహార యాత్రికుడు సింగపూర్‌కో, దుబాయ్‌కో వెళ్తున్నాడనుకుందాం; అతడికి [illegible] అనుమతి లేనప్పటికీ అంతా కొంత చాలు వ్యవహార క్షేత్రస్థాయిలో ఈ హవాలా వ్యాపారం చాలా "సౌకర్యవంతం"గా నడుస్తుంది. [illegible] కేరళ రాష్ట్రంలోనైతే

> విదేశాల నుంచి స్వదేశానికి, ఇక్కడి నుంచి అక్కడకు డబ్బు మార్పిడి చేయను చాలా సాధారణంగా జరిగి పోయే అనధికార బ్యాంకింగ్ ప్రక్రియ ఇది!

ప్రతి పల్లెటూరులోనూ ఒక హవాలా డీలరు వుంటాడు. గంటల వ్యవధిలో దుబాయ్, లండన్‌ల నుండి డాలర్ల నుంచి ఇతర దేశాలకు ప్రీమియం పొంది అందుకో [illegible] పంపే అప్పుడు వారు ఈ ప్రీమియంను మన దగ్గర వసూలు చేస్తారు. ఇతర దేశాల నుంచి అక్కడి రూపాయల్లో ఇదివరకు అన్ని లాల దేశాల్లో ఆ ప్రీమియంలో కొంత అక్కడి వారికి అదనంగా చెల్లిస్తారు. ఇతర దేశాల్లోని వారు 10 వేల డాలర్లు పంపదలిస్తే, వాటికి రెండు రూపాయలు అధికంగా వచ్చినా అదనపు [illegible]. అదే డబ్బు బ్యాంకు ద్వారా పంపితే రిజర్వు బ్యాంకు ధర మాత్రమే వస్తుంది. పైగా అక్కడి వారు బ్యాంకుకు వెళ్లి, డ్రాఫ్టు తీసి, పోస్టు ద్వారా, వైర్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపితే ఇక్కడి వారు దానిని అందుకోవడానికి తమ

తరువాయి 8 పేజీలో

విహారానందుడి వేషంలో ముఖ్యమంత్రిగా నెల్లూరు వచ్చిన సందర్భం; వెనుక నల్లపరెడ్డి శ్రీనయ్య కూడా వున్నారు (ఫైల్ ఫోటో)

మొదటిసారి ముఖ్యమంత్రిగా నెల్లూరు పర్యటన - హెలిపాడ్ వద్ద స్వాగతిస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి, అనాటి కలెక్టర్ కె. రాజా తదితరులు (ఫైల్ ఫోటో)

అధికారికంగా చాలా కొద్ది డాలర్లు మాత్రమే ఇస్తుంది రిజర్వు బ్యాంకు. విదేశాలలో ఖర్చులకు ఆ మొత్తం చాలదనుకున్నప్పుడు హవాలా వ్యాపారి వద్దకు వెళ్లి అనధికార మార్కెట్ డాలర్ రేటు ప్రకారం అతడికి రూపాయలు చెల్లించి, విదేశంలో తన చిరునామా చెప్తితే మనకు అక్కడి హవాలా డీలరు ఆ డాలర్లు చెల్లిస్తారు. ఇదే ప్రకారం దుబాయ్‌లోనో, జపాన్‌లోనో పనిచేసే మన భారతీయులు భారత దేశంలోని తమ బంధువులకు డబ్బు పంపవలసి వచ్చినప్పుడు వీరి పైనే ఆధారపడుతారు. ఇండియాలో ఏ ఊరిలో ఎవరికి ఎంత మొత్తం చెల్లించాలో చెప్పి, చిరునామా ఇచ్చి, డాలర్లు ఇస్తే, డాలర్లకు గంటల వ్యవధిలో వారికి సరిపడా రూపాయలు అక్కడ చెల్లిస్తారు.

ఇక్కడికి, ఇక్కడి నుంచి అక్కడకు లక్షలు, కోట్లు మారుతుంటాయి. కేవలం మాట మీద, కాగితం, పత్రం లేకుండా జరిగిపోయే వ్యాపారం ఇది.

హవాలా డీలర్లకు అంతర్జాతీయ సంబంధాలు వుంటాయి. ఫోనులలో మాటలు చేరవేసేందుకు ఆధునిక సమాచార సాధనాలు. ప్రతి ఊరిలో ఒక సంబంధిత వ్యక్తి వుంటారు. ఒకసారి కోటి రూపాయల ధనం మార్పిడి వారికి మంచి వీల్ల ప్రాయం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నేరస్తుడు, దుబాయ్‌లో తలదాచుకొని వున్న దావూద్ ఇబ్రహీం ప్రధాన వ్యాపారం హవాలా కార్యక్రమమే.

ఈ వ్యాపారంలో లాభం - డాలర్ కుండే అనధికార ప్రీమియంను బట్టి వుంటుంది. ఒక్క డాలరుకు అనధికార మార్కెట్‌లో 4 రూపాయల

నష్టాలలో విద్యుత్ బోర్డు- కాగితాల పైనే ప్రాజెక్టులు!

దేశంలో విద్యుత్ కొరతను అధిగమించడానికి విదేశీ సహాయంతో కొత్త ప్రాజెక్టులు నిర్మించాలన్న నిర్ణయం తీసుకొన్నప్పటికీ వివిధ రాజకీయ కారణాల వల్ల వీటి నిర్మాణం నత్త నడకన నడుస్తున్నాయి. ఎక్కువ భాగం ప్రాజెక్టులు కాగితాల కేలోనే నిల్చి పోతున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలలో 50 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఉద్దేశించిన దాదాపు లక్షా 50 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు అగ్రిమెంట్ల స్థాయిలోనే వున్నాయని అంచనా.

ఎన్రాన్ సంగతి అందరికీ తెలిసిందే. 9 వేల కోట్ల ఈ ప్రాజెక్ట్ [illegible] రాజకీయాల మధ్య నలుగుతూ వుంది. అదే మహా రాష్ట్రలో [illegible] వారి వెయ్యి మెగా వాట్ల ప్రాజెక్టు, మిట్టల్స్, రిలయన్స్‌ల ప్రాజెక్టులు రెండు కాగితాల పైనే వున్నాయి.

ఒరిస్సాలో 420 మెగా వాట్ల ప్రాజెక్ట్, కొత్త ప్రభుత్వం రాగానే నిల్చి పోయింది. కౌంటర్ గ్యారంటీ, పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ల సమస్యలు దానిని అరకాటంతో పెడుతున్నాయి. మరొక అమెరికా కంపెనీ కూడా ఒక్కడ ప్రాజెక్ట్ అనుమతి కోసం ఏడాది పై నుంచి ఎదురు చూస్తూ వుంది. కర్ణాటకలోని వెయ్యి మెగా వాట్ల మంగళూర్ పవర్ ప్రాజెక్ట్ పరిస్థితి అంతే.

ఆంధ్రలో, జివికె ప్రారంభించిన విశ్వేశ్వరం ప్రాజెక్ట్ ఒక్కటే నిర్మాణానికి నోచుకున్నది. అది 216 మెగా వాట్ల ప్రాజెక్ట్ అయితే దీనికి కూడా అప్పటి వరకు కౌంటర్ గ్యారంటీలు రాలేదు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ మాత్రం మూడేళ్ల క్రితం చేశారు.

జివికె కృష్ణా పట్నంలో దరఖాస్తు చేసిన ప్రాజెక్టుకు ఎన్నెన్నో సమస్యలే. విశాఖ పట్నంలో హిందూజాల ప్రాజెక్ట్ సైతం అట్టే నలుగుతూంది.

అంతేక ప్రక్క దేశంలోని పలు రాష్ట్ర విద్యుత్ బోర్డులు నష్టాలలో కూరుకు పోతున్నాయి. రేపు మార్చి ఆఖరకు అన్ని బోర్డులు కలిపి 7 వేల కోట్ల వరకు నష్టాలు చూపుతాయని అంచనా. మన రాష్ట్ర విద్యుత్ బోర్డు నష్టమే 460 కోట్లు

> దేశంలో కరెంట్ లేక చీకట్లు అలము కొంటున్నా లక్షా 50 వేల కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు రాజకీయాల వల్ల కాగితాలకే పరిమితమై పోతున్నాయి!

దాటుతున్నది. వ్యవసాయ రంగానికి, ఇళ్ల వాడకానికి సబ్సిడీలు ఇవ్వడమే దీనికి కారణం. రైతుల దగ్గర కనీసం యూనిట్‌కు అర్ధ రూపాయైనా వసూలు చేయలేక పోతున్నారు.

ఈ సబ్సిడీలతో పాటు కరెంట్ దొంగ తనంగా వాడడం, తప్పుడు మీటరు రీడింగ్, వసూళ్లలో అశ్రద్ధల వంటివి విద్యుత్ బోర్డును నష్ట పరుస్తున్నాయి.

వీటిని మించిన నష్టం - లైన్ లాస్. ప్రాజెక్టుల దగ్గర నుంచి వినియోగ దారులకు చేర్చడంలో ట్రాన్స్‌మిషన్ లాస్ వల్ల శాతం విద్యుత్ వృధా అవుతున్నదని అంచనా. లైన్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు వంటి వాటిని ఆధునీకరిస్తే తప్ప ఈ నష్టం పూడదు.

- డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సరం చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2/-

రాజకీయ బలి?

హవాలా గేట్కాల్ కేసులో ఒకేసారి ఇన్ని పెద్ద తలకాయ లుకర్స్ రావడం నిజంగా ఆశ్చర్యం కల్గిస్తున్నది. ఇటు బిజెపి, అటు కాంగ్రెస్, మధ్యలో తివారీ కాంగ్రెస్ కూడా ఒకే దెబ్బకు దిమ్మ తిరిగి క్రింద పడ్డాయి. ముగ్గురు కేంద్ర మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. మరి కొందరి పై కూడా వేటు పడే ప్రమాదం వుంది. భారత రాజకీయ చరిత్రలో ఇందరు అధికారంలో వుండే నాయకుల పై అవినీతి ఆరోపణలతో ప్రభుత్వ రంగ పరిశోధన విభాగం కోర్టులో కేసు దాఖలు చేయడం ఇది వరకెన్నడూ జరగ లేదు.

దేశాన్ని ఇంతగా కుదిపి వేసిన ఈ కేసును ఈ దశకు తెచ్చింది సుప్రీం కోర్టు కావడం మరీ విశేషం. నేర పరిశోధనా దశలోనే సుప్రీం కోర్టు జోక్యం చేసు కోవడం, ప్రభుత్వం పై కేసు దాఖలు చేయడానికి ఒత్తిడి తేవడం కూడా ఇది వరకెన్నడూ జరగ లేదు.

ఇదొక విచిత్రమైన కేసు. 1993లో, ఢిల్లీలో గల విదేశీ సంబంధాలను, వారి ఆయుధాలకు రవ సహాయం అందజేసే వారి ఆనుపానులను వెలికి తీయడం కోసం ఢిల్లీలోని ఒక హవాలా డీలర్ ఇంటిని సిబిఐ అధికారులు సోదా చేశారు. అతని నివాసంలో వారికొక డైరీ చిక్కింది. ఇందులో అత్యంత ప్రముఖ వ్యక్తుల పేర్లు వ్రాసి వున్నాయి. వారందరికీ కాను వివిధ దేశాల నుండి పెద్ద మొత్తంలో విదేశీ ధన చేరినది ఆ వ్యాపారి వెల్లడించారు. 1988 - 95 సంవత్సరాల మధ్య కాలంలో ఆ లావాదేవీలు జరిపినట్లు అతడి కేసులో. అయితే సిబిఐ ఈ డైరీ బయట పెట్టలేదు, దాని పై తదుపరి విచారణా జరప లేదు. ఢిల్లీలోని ఒక న్యాయవాది ఈ డైరీ విషయంలో వివాదాలు వెల్లడి కావాలని, అందులోని ప్రముఖుల పై విచారణ జరగాలని సుప్రీం కోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ పిటిషన్ వేశారు. దాని పై సుప్రీం కోర్టు సిబిఐని పిలిపించి విచారించింది. వారు డైరీలోని వివరాల పై ప్రాథమిక సాక్ష్యాధారా లున్నాయని విన్నవించారు. వెంటనే కేసు దాఖలు చేయమని సుప్రీం కోర్టు ఆదేశించింది; ఇదీ కథ.

అయితే డైరీలో 150 వరకు పేర్లున్నాయని, 65 కోట్ల లావాదేవీ వుందని చెప్పిన సిబిఐ కేవలం 10 మంది నాయకుల పై మాత్రమే కేసు పెట్టడం విచిత్రం. వీరిలో నిష్పక్షపాతి నిజాయితీ పరులుగా పేరున్న బిజెపి అధ్యక్షుడు ఎల్.కె. అద్వానీ, కేంద్ర మంత్రి మాధవ రావు సింధియాలు కూడా వుండడం మరి విచిత్రం. వీరిద్దరితో పాటు పిసి శుక్లా, అర్జున్ సింగ్‌లా రాముడు పార్లమెంటు ఎన్నికలలో ప్రధాన మంత్రి పదవిని ఆశిస్తున్న వారు కావడం గమనించాలి. అందువల్లే ఈ కేసుకు ఇంత ప్రాధాన్యత వస్తున్నది.

సిబిఐకి లభించింది కేవలం జైన్ డైరీ మాత్రమే. దాని ఆధారంగా అవినీతి లక్షణాలు నిర్ధారించడం అసాధ్యం. ఏ కోర్టులోనూ ఆ కేసు నిలవదు. హవాలా అంటేనే అనధికార వ్యవహారం. హవాలా డీలర్ ద్వారా డబ్బు అందుకున్న వ్యక్తులు వాటిని బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తారని డైరీలో వ్రాసి వున్న వ్యక్తులు ఆ మొత్తం, ఆ తేదీలో బ్యాంకుల్లో డిపాజిట్ చేయడమో, లేదా ఎక్కడైనా తమ పేర్లతో పెట్టుబడి పెట్టడమో జరిగి వుంటే తప్ప ఈ విషయంలో ఆధారం చూపలేరు; అనుమానం వ్యక్తం చేయలేరు. అందువల్ల ఈ కేసును నిరూపించడం సిబిఐకి అంత సులభం కాదు.

అయితే కేసు విషయంలో సిబిఐ ఎంత వరకు నిజాయితీగా వ్యవహరిస్తున్నారన్నది ప్రశ్న. వారు రాజకీయ ఒత్తిడులకు లోనయ్యారు. అందులోనూ 150 పేర్లలో కేవలం 10 మందిని ఎంపిక చేయడం వారి నిజాయితీని శంకించ జేస్తున్నది. ఎన్నికలలో రాజకీయ నిరోధకులకు దారి మార్చడానికి ఈ కేసును అడ్డం పెట్టు కొంటున్నారా అన్న సందేహం కలుగుతోంది. ఈ విషయంలో సుప్రీం కోర్టు చూపిన ఆసక్తి కూడా కేసును ప్రభావితం చేసి తీరుతుంది. సుప్రీం కోర్టు స్వయంగా పర్యవేక్షించిన కేసులో అభియోగాలు లేకున్న స్పెషల్ కింది కోర్టులు ప్రభావితం కాకుండా వుంటాయా? హైకోర్టు, సుప్రీం కోర్టుల పరిశీలన గల్గుతాలా? విచారణ సమయంలో అది వారిని ప్రభావితం చేసి తీరుతుంది కదా?

కేవలం అనుమానం మీద ఇందరు పెద్ద నాయకులను కోర్టుకీడ్చి, వారి రాజకీయ మనుగడను ప్రశ్నార్థకంలో పెట్టినప్పుడు కేసును త్వరితంగా పరిష్కరించడం ధర్మం. కాని అది జరిగే పని కాదు. క్రింది కోర్టులలో కేసుల వరద ఎంత నెమ్మదిగా వుంటుందో మనకు తెలుసు. అందువల్ల పార్లమెంట్ ఎన్నికలలోగా ఈ కేసు పై తీర్పు రావడం అసాధ్యం. ఆ పరిస్థితులలో వారి భవిష్యత్ ఏమిటి? పార్టీ సీటు ఇవ్వకపోతే వారి గతి? ఏ పార్టీకి నమ్మకాలు లేకుండా చేస్తారు వారు, వారి ఈ పరిణామం ఆ పెద్దలకు పెట్టిన కేసు రాజకీయ బలిగా పర్యవసించిందా అన్న సందేహం కలుగుతోంది.

ఏది ఏమైనా నాయకుల అవినీతి రోగాలు పై న్యాయ విచారణ జరగడం సంతోషించ దగిన పరిణామం. వెట్లు నుండు అందరూ సమాన దేవన్న మాత్రాన అవినీతిలో పెద్దలు శిక్ష రాజకీయ పరంగా అందులో అత్యంత ప్రాధాన్యత కల్గిన. లేక భవిష్యత్తును ప్రభావితం చేయగల్గిన అంశాలు ఇమిడి వున్నందు వల్ల సుప్రీం కోర్టు ఈ కేసు విచారణ వేగవంతం చేయాల్సి వుంది. ఇప్పటికైనా వారి తాము చేయగలిగి వర్తించిన దానికి ఆ అవినీతి ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోవలసిన అవసరం. అలాగే సమయంలో సిబిఐ అధికారులు కూడా ఆ డైరీలోని తక్కిన వారి పేర్లు, వివరాలు జనానికి తెలియ జేయాలి. రాజకీయ ఒత్తిడులకు లోంగి తాము కొందరిని వదిలి వేసినా రాకి ఈ డైరీని ఆయుధంగా వాడుతున్నామన్న విమర్శ మాపు కోవడానికైనా వారు తమ నిజాయితీ ప్రకటించు కోవాలి.

జమీన్‌రైతు

జమీన్‌రైతు

18.1.1946

సం: 0-1-6 సంచిక:8

గాంధీజీ నెల్లూరు వస్తారా?

కస్తూరిబాయి బాలికా పై స్కూలు మాతృ భవన శంకు స్థాపనకు గాంధీజీని కమిటీ వారు ఆహ్వానించారు. వచ్చేరి, రాబోయి మద్రాసులో వుండి వున్నారు. గాంధీజీని నెల్లూరు రప్పించుటకు గట్టి ప్రయత్నం జరుగు తున్నది.

నెల్లూరు ముచ్చట్లు

ఎలెక్షన్

ఆంధ్ర పార్లమెంటరీ బోర్డు 27 తేది మధ్యాహ్నం యక్స్‌ప్రెస్‌లో మద్రాసు నుంచి వస్తుంది. 28 తేది ఉదయం 6 గంటల బండిలో వెలూరు వెళ్తుంది.

నికర జాబితా

కందుకూరు - పెనుమర్తి నాయుడు, రాధాకృష్ణయ్య, బొమ్మా శివరెడ్డి గార్లు.

కావలి - బెజవాడ గోపాల రెడ్డి గార్లున్నారు -

నెల్లూరు - రాఘవయ్య, రెడ్డి రామిరెడ్డి, ఒడుగంటి వెంకట సుబ్బయ్య, పొణకా కనకమ్మ గార్లు.

గూడూరు - వెంకట నారాయణ రెడ్డి, నారాయణ రావు అన్నా రామయ్య, పొన్నలూరు వీరాఘవ రెడ్డి, పొణకా కనకమ్మ గారలున్నా దరఖాస్తులు వేశారు.

ఈ పద్ధతులనున్నా, యింకా ఆ డివిజనులలో ముఖ్యులమున్నా పార్లమెంటరీ బోర్డు వారు ఇంటర్వ్యూ చేస్తారు. 31 తేది తర్వాత గాని నిర్ణయాలేమో జరగవు. హరిజన అభ్యర్థి నిర్ణయం 23 తేదినని మద్రాసులో నిర్ణయిస్తారు. గూడూరు డివిజనుకు పట్నగం గారొక్కరే హరిజన అభ్యర్థి గనక అయన్ను నిర్ణయించినట్లే. ఆ విధంగానే గోపాల రెడ్డి గారొక్కరే కావలికి వేశారు గనక అక్కడా పేచీ వుండదు. గిరి గారిని (విశాఖ జిల్లా) కూడా 27 తేది నెల్లూరులో ఇంటర్వ్యూ చేస్తారట.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

విడవలూరు కేసు

మాకలపాటి రామిరెడ్డి గారి కేసు 7 తేది నుండి 12 తేది వరకు విచారణ జరిగెను. విచారణ సంవత్సరం అంతకు ముందు రామిరెడ్డి మీద నిందలు చేసి యుండిన మరి 7గురికి గూడ రిమాండు యివ్వబడెను. అంటే 10 మంది రిమాండులో వున్నారన్న మాట. దానిలో ఉందిరెడ్డి వీరారెడ్డికి మాత్రం వారి ప్రార్థన పై

కొరవ 10వ పేజీలో

సర్వేపల్లి చెరువుకు నీళ్లు తెచ్చింది చంద్రమోహన రెడ్డి!

5 తేది జమీన్‌రైతు సంచికలో సోమశిల జలాలు నెల్లూరుకు తీసుకొని రావడానికి సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సి.వి. శేషారెడ్డి కృషే కారణ మంటూ వ్రాసారు. కాని ఈ విషయంలో వాస్తవంగా కష్ట పడింది ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి. ఎమ్మెల్యేతో నాకున్న చనువుతో నవంబరు 27 తేది అల్లీపురంలోని చంద్ర మోహన్ రెడ్డి ఇంటికి పోయి పెన్న ఆనకట్టలోని వాస్తవ నీటి పరిస్థితిని వివరించాను. ఆయన వెంటనే ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ ఎస్.ఇ. కార్యాలయానికి వెళ్లి, 29 తేది రైతులతో సమావేశం ఏర్పాటు చేయించారు. ఆ సమావేశంలో సర్వేపల్లి చెరువు వద్ద నుంచి పెన్న ఆనకట్ట వరకు పెరిగిన ఆకును పెరికించి వేయడంతో పాటు, ఆనకట్ట మీద నాలుగు అడుగుల ఎత్తు ఇసుక బస్తాలు వేయించమని పలుపురు పలహా యిచ్చారు. మరు రోజు సర్వేపల్లి చెరువు వద్ద రైతుల సమావేశం జరిపి ఉదగాలి, ఇడిమేపల్లి, పూడిపర్తి, తిరువలమ్మ పాలెం, గుమ్మురు, వారి పాళెం, పుంజులూరు పాడు, చిరిగుంట పాడు, ఇస్క పాళెం, పొక్కెంపాడు, ఇడిమేపల్లి గ్రామాల రైతులకు తలా కిలో మీటరు అని పెరికే పనిని ఎమ్మెల్యేన అప్పగించారు. పెన్న ఆనకట్ట మీద 18 వేల ఇసుక బస్తాలు వేయించి. ముఖ్య మంత్రితో మాట్లాడి 3500 క్యూసెక్కుల నీరు సోమశిల నుంచి విడుదల చేయించారు సోమిరెడ్డి ఒప్పించారు. నీటి విషయంలో ఎంతో శ్రమించిన ఎమ్మెల్యే విషయం మీ పత్రికలో ప్రకటించక మరో రకంగా వ్రాయడం బాధాకరం.

-ఈపూరు వెంకురెడ్డి
గుర్జూరివారిపాళెం

జనవాణి

సర్వోదయను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

నెల్లూరు టౌన్‌లో సర్వోదయ కాలేజి స్థాపించి ఇప్పటికి 24 ఏళ్లయ్యింది. ఆనాడు జిల్లాలో పరిపూర్ణంగా వున్న కాలేజిలలో సీట్లు దొరకక విద్యార్థులు పడుతున్న ఇక్కట్లు గమనించి వారికి సంఘసేవ దృష్టి గారు భూరి విరాళంతో కాలేజీ అందుకోలేక చేశారు. కాలేజి స్థాపన నిర్వహణ కోసం ఆనాటి నిర్వాహకులు లక్షల రూపాయల విరాళం వసూలు చేశారు. విరాళా లిచ్చిన దాతలకు ఒటింగు హక్కు కల్పిస్తామని, పాలక వర్గంలో సభ్యత్వం కల్పిస్తామని వాగ్దానాలు చేసారు. కాని ప్రభుత్వం ద్వారా కాలేజి నిర్వహణ గ్రాంటు లభించడంతో, అప్పటి నుండి లోపాయకారి తపంతో పాలక వర్గాలు ఏర్పడు తున్నాయి. ఈ కమిటీల్లో కూడా గ్రూపులు ఏర్పడి ఆధిపత్యం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ ఎవరికి దొరికింది వారు దొరగ మ్రింగు తున్నారు. కోట్లాది రూపాయల గ్రాంట్లు పొందుతున్నారే గాని కాలేజి అభివృద్ధి పట్టించు కోవడం లేదు. కాలేజి గోడలకు కనీసం సిమెంటు పూతలు కూడా లేవు. అధ్యాపకులు కాలేజీల్లో లేకాలు తీసుకోవడం లేదు కోచింగ్ సెంటర్లలో కాలం గడుపుతున్నారు. మేనేజి మెంటుకు జరిగే ధర్నాల లేదు. విద్యార్థులకు పాఠాలు పట్టించు లేదు. క్రమశిక్షణకు తావే లేదు. మేనేజ్ మెంటులో అవినీతి, స్వార్థం తప్ప పాలనా పటిష్టత లేక పోవడం వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమౌతున్నది. కాలేజీ ఇప్పుడు మీరు వారు విరాళా లిచ్చిన కాలేజీ దాతలు

కొరవ 11 పేజీలో

మంచి నీళ్ళు లేని వూరు జిల్లాలో వుండకూడదు!

జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచి నీటి సమస్య అసలు కన్పించని విధంగా చేసేందుకు భాగంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ పాండురంగ రావు కోరారు. 17 తేది నెల్లూరు డివిజన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారాయన. గ్రామాల్లో మంచి నీటి పంపుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అస్తవ్యస్తంగా వున్న రక్షిత మంచి నీటి పథకాలను ఒక దారికి తేవాలన్నారు. మంచి నీటి సమస్య వున్న గ్రామాలను వెంటనే గుర్తించి, వేసవి కాలం వచ్చే లోగా మంచి నీటి బోర్లు వేసేందుకు పథకాలు సిద్ధం చేయాలన్నారు. జవహర్ రోజ్ గార్ నిధులు యాభై శాతం పంచాయితీలకు విడుదల చేశామని, మిగిలిన నిధులు ప్రభుత్వం నుండి విడుదలైన వెంటనే అంద జేస్తామని అధికారులకు కలెక్టర్ చెప్పారు. విడుదల చేసిన నిధులతో గ్రామాల్లో అవసరమైన సామాజిక పనులు మాత్రం చేపట్టాల సూచించా రాయన. ఎస్సీ కార్పొరేషన్ 94 - 95 సంవత్సరాలలో మంజూరు చేసిన పథకాల్లో 50 శాతం యూనిట్లు ఈ నెలాఖరుకు లబ్ధిదారులకు అంద జేయాలని కోరారు. వివిధ స్థలాలు, రేషన్ కార్డులు, ఫోటో గుర్తింపు కార్డులు వచ్చే నెలలో అందించే విషయమై కూడా అధికారులకు కలెక్టర్ స్పష్టమైన సూచన లిచ్చారు. సమావేశంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టర్ వి.ఎస్. విష్ణు, ఎస్.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బి. వెంకట్రామి రెడ్డి, ఆర్డీవో శ్రీ టి.ఇ. శ్రీదేవి పాల్గొన్నారు.

కలెక్టర్ గారి ఆజ్ఞ

అనతివ్యవడమేనా? హాంఫట్ మంత్రం వేసేదేమైనా వుందా?

సెవెన్త్ క్లాసు పరీక్షల టైంటేబుల్!

మార్చి 22 తేది నుండి 30 తేది వరకు 7 తరగతి కామన్ పరీక్షలు జిల్లాలో జరుగు తాయని డి.ఇ.ఓ. వాగీశ్వర రావు తెలియ జేస్తున్నారు. 22 తేది తెలుగు, 23 తేది హిందీ, 25 తేది ఇంగ్లీషు, 26 తేది లెక్కలు, 27 తేది సైన్సు, 29 తేది సోషల్, 30 తేది తెలుగు కాంపోజిట్ పేపరు, సంస్కృతం పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి.

ఎక్సైజ్ శాఖ లెక్కలు!

దొంగ మద్యాన్ని జిల్లాలో దొరకకుండా చేయడంలో ఎక్సైజ్ పోలీసు శాఖ రెండూ విఫల మయ్యాయి. నామ మాత్రపు దాడులు, పత్రికలకు పట్టు కొన్న సీసాల లెక్క చెప్పడం వరకే పరిమితమై వున్నారు వారు. పెద్ద పండుగ సీజన్‌లో ఎక్సైజ్ శాఖ కాసింత హుషారుగా పని చేసినట్లుంది. 13 తేది జిల్లా వ్యాప్తంగా జరిపిన దాడుల్లో 62 మందిని అరెస్ట్ చేశారు. 30 నుంచి 88 మద్యం బాటిళ్లు, 600 లీటర్ల నాటు సారాయి, 4,930 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారట. మద్య రవాణాలో వున్న మూడు ట్రాక్టర్లు, ఒక డిసెంబర్ టయోటావాను స్వాధీనం చేసుకొన్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ దివాకర్ తెలియ జేస్తున్నారు.

"మా పార్టీలో గ్రూపులే వుండవు"

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనం సంజీవ రెడ్డి పత్రికల వారిని తరుచుగా కలుస్తుంటారు. పార్లమెంట్ ఎన్నికల మహాత్మ్యమేమో ఈ మధ్య వారం విడిచి వారం పత్రికల వాళ్లను పిలిచి విషయాలు వివరిస్తున్నారు. 14 తేది నెల్లూరుకు లోకసభ ఎన్నికల నాటికి జిల్లా కాంగ్రెస్‌లో గ్రూపు లుండ బోవని జోస్యం చెప్పారాయన. నెల్లూరు నుంచి సిట్టింగ్ ఎమ్పీ పద్మశ్రీ తిరిగి పోటీ చేస్తారని చెప్పిన విషయం, ఆమె అభిప్రాయం మాత్రమే నన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్టిచ్చేది పార్టీ అధిష్టాన వర్గమని ప్రత్యేకంగా చెప్పారు. దీని భావమేమి తిరుమలేశా? పార్టీ టిక్కెట్టు ఎవరికి వచ్చినా భేదాభిప్రాయంగా ఆ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తుందని సంజీవ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ లోకసభ ఎన్నికల్లో తన సత్తా చూపుతుందని, పార్టీ కార్యకర్తలు ప్రజల్లో పనిచేస్తున్న వుత్సాహమే తమ విజయానికి కారణ మన్నారు. తెలుగు దేశం పార్టీలోని రెండు గ్రూపులు విడిపోయిన సందర్భంలో తమ పార్టీ పరిస్థితి మెరుగు పడినట్లు సంజీవ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

ఆనం సంజీవ రెడ్డి గారు అంత నమ్మకంగా ఎట్లా చెప్ప గలుతున్నారబ్బా?

నాగార్జున సాగర్‌లో ఈ నెల 23 తేది జరిగే కాంగ్రెస్ కార్యకర్తల శిబిరంలో జిల్లాలోని కార్యకర్తలు రెండు వేల మంది పాల్గొనేటట్లుగా పాసు లివ్వమని పిసిసి అధ్యక్షుడు రోశయ్యను కోరినట్లు చెప్పారు. జిల్లాలోని వాన లేని ప్రాంతాన్నంతా కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారాయన. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సి.వి. శేషారెడ్డి, డిసిసి కార్యదర్శి చేవూరి దేవ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

వరిపరిశోధనా స్థానంలో కిసాన్ మేళా

నెల్లూరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో 19, 20 తేదిల్లో కిసాన్ మేళా జరుగ నున్నది. మేళాలో వరి, వేరు శెనగ, చెరకు, అపరాలు, వుద్యానవన పంటలు, పశు విజ్ఞానం, మత్స్య సంపద, పట్టు పరిశ్రమ, బంజరు భూముల అభివృద్ధి అంశాల పై ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ జరిగే పరిశోధనలను రైతులకు ప్రత్యేకంగా చూపిస్తారు. లోయ్యలు, చేపలు, వుద్యానవన పంటల సాగుబడిలో రైతుల సందేహాలను శాస్త్ర వేత్తలు నివృత్తి చేసేందుకు కర్షక సదస్సు కూడా ఏర్పాటు చేస్తున్నారు. రైతాంగం తాము పండించిన పంటలను వ్యవసాయ ప్రదర్శనలో ప్రదర్శించి బహుమతులు పొందవచ్చు. సదస్సులో మార్కెటింగ్ శాఖా మాత్యులు టి. రమేష్ రెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.వి. రావు, విస్తరణ డైరక్టర్ డాక్టర్ కె. జయరామి రెడ్డి, కలెక్టర్ డాక్టర్ పాండురంగ రావు, ఎమ్పీ పద్మశ్రీ, పాల్గొంటారని రీసెర్చ్ స్టేషన్ అధిపతి డాక్టర్ వి. రాఘవ రెడ్డి తెలియ జేస్తున్నారు.

నెల్లూరు రైల్వేస్టేషన్: డివిజనల్ సేఫ్టీ మేనేజర్ జి. శ్రీరాములుకు అందజేస్తున్న రైల్వే యూనియన్ అసోసియేషన్ కోశాధికారి ఎ. వెంకటేశ్వర రావు, కార్యదర్శి జి.వి.కె. బాబు, కొండా బలరామిరెడ్డి తదితరులు.

స ఖు గు ఢు

- వైద్యం అంత ఖరీదైపోతే ఎట్లా?
- వివేకానందరెడ్డి తనిఖీలేమైనాయి?

పేదవాడికి రోగం వస్తే అకు పసర్లు, ఆయుర్వేద చూర్ణాలతో; సెపాకు మండల మంత్రాలు, తాయెత్తుల తంత్రాలతో సరిపెట్టు కోవలసిన దుర్గతి మళ్లీ సంప్రాప్తించేట్లుంది. ధర్మాసుపత్రికి వెళ్తే అక్కడ ధర్మానికి పక్క వాత రోగమొచ్చి, వైద్యం చేయించుకోను చేత కాక లేక, బెడ్ కూడా దొరకక వరండా నేల పై మూలుగుతూ పడి వుంటుంది. ఈ ఆస్పత్రులలో మందు లుండవు; ఎక్స్‌రే ఫిల్ములుండవు; బ్లడ్ టెస్టులు పరికరా లుండవు; డాక్టర్లున్నా రోగులను పట్టించు కోరు; పరిశుభ్రత అనే పదానికి స్థానం లేదు; ఆ మురికిలో, ఆ వాతావరణంలో కొత్త రోగాలు వచ్చినా ఆశ్చర్యం లేదు.

ప్రైవేటు డాక్టర్ల దగ్గరకు పోదామా అంటే భయమేస్తున్నది. పోటా పోటీగా పెద్ద పెద్ద భవంతులు, క్లినిక్‌లు, నర్సింగ్ హోంలు కడుతున్న వారు పెట్టిన పెట్టుబడి లక్షలు తిరిగి రాబట్టు కోవడానికి రోగులను జలగల్లాగా పీడిం చేస్తున్నారు. రోగం సంగతి పక్కన అనవసర పరీక్షలు, స్కానింగ్‌లు, కమీషన్ అధికంగా తెచ్చే మందులు, దంతక్షన్లతో పిల్చి పిప్పి చేస్తున్నారు. ఈ కక్కుర్తితో ఒక్కొక్కసారి రోగి ప్రాణాలకే ప్రమాదం తెస్తున్నారు. పేరుకు పలు రకాల స్పెషలిస్టులు వున్నారు కాని, నెల్లూరులో వైద్యానికి గ్యారంటీ లేదు. ముప్పాతిక భాగం దగా వ్యాపారం.

డోలేంద్ర

లేబరేటరీలు, మందుల కంపెనీలతో లాలూచీ వల్ల డాక్టర్లు వ్రాసే ప్రిస్క్రిప్షను చూస్తే భయమేస్తున్నది. ఏది అనవసరం, అవసరమైన మందేదో; ఏది మన్నవు పోడి, టియ్యపు పిండి కలబోసిన మాత్రో అర్థం కాక పనికి పోవలసి వస్తున్నది. కొన్ని మందుల కంపెనీలు డాక్టర్లను ఎంత నీచానికి ప్రేరేపిస్తున్నాయంటే - వారిచ్చే

కొరవ 7 పేజీలో

మత్స్యకారుల ప్రదర్శనతో టౌన్ హడలెత్తి పోయింది!

హత్యకు గురైన తోటపల్లి గూడూరు మండలం కొత్త కోడూరు మత్స్య కారుడు బాలయ్య, రామయ్యల కేసును సిబిసిఐడికి అప్పగించాలని జిల్లా మత్స్యకారుల సంఘం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించింది. మత్స్య కారులు నిర్వహించిన భారీ ప్రదర్శనకు హడలెత్తిన చిన్నబజారు, పెద్ద బజారు, ట్రంకురోడ్డు వ్యాపారస్తులు భయపడి అంగళ్లు మూసివేసారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన మత్స్యకారులు ఒంటి గంటకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద రాస్తారోకో చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ డాక్టర్ పాండురంగ రావుకు సమర్పించి తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.హెచ్. వరదయ్య, సురేష్ రెడ్డి, మత్స్య కారుల సంఘం నాయకుడు గోవిందు తదితరులు నాయకత్వం వహించారు.

జర్నలిస్టులకు చంద్రమౌళి అవార్డు

హైదరాబాదులోని ఫ్రెండ్స్ ఆఫ్ చంద్రమౌళి అనే సంస్థ ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన జర్నలిస్టులకు జర్నలిస్టు చంద్రమౌళి పేరిట ప్రతి సంవత్సరం ఒక అవార్డు ఇచ్చేందుకు నిర్ణయించింది.

నెల్లూరు సంగతులు

ప్రజల పరిస్థితులు, సమస్యలు, అట్టి పరిస్థితులను ఎదుర్కొని తమ జీవితాలను మెరుగు పరచు కొనేందుకు ప్రజలు చేసే ప్రయత్నాల గూర్చి పరిశీల నాత్మకంగా వ్రాసి ప్రచురించిన ప్రత్యేక కథనాలు, రచనలకు ఏటా 10 వేల నగదు బహుమతి అంద జేస్తారట. అన్ని జీవిత రంగాలలో, వృత్తులలో విలువలన్నీ పతన మవుతున్న ఈ రోజుల్లో రకరకాల ఇబ్బందులను, ఒత్తిడులను తట్టుకుంటూ విలువల కోసం ప్రయత్నించే యువతరం జర్నలిస్టులను ప్రోత్సహించడం ఈ అవార్డు ఉద్దేశం అంటున్నారు. 95 సంవత్సరంలో వెలువడిన పత్రికా రచనలను జ్యూరీ పరిశీలనకు ఫిబ్రవరి 15 లోగా నాలుగేసి జిరాక్స్ ప్రతులు జి. మనోహర్ రావు, 17 - 124/2A, సాయిరాం నగర్, ఉప్పల్, హైదరాబాద్ అనే చిరునామాకు పంపాలి. జర్నలిస్ట్ చంద్రమౌళి అనంత పురం జిల్లా కళ్యాణ

కొరవ 10 పేజీలో

ఎన్టీఆర్ వంటి నటుడు ఇక రాడు, రాబోడు!

కృషి [illegible] మనిషికి [illegible] అవుతాడు. [illegible] 1923 మే 28 తేదీ కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రామారావు చివరి శ్వాస పీల్చే వరకు తెలుగు చిత్ర సీమలో రారాజుగా వెలుగొందారు; ఆయన [illegible] జీవితం [illegible]. అత్యాధునికం [illegible] రామారావు సినిమాల్లో వేషాల కోసం ప్రయత్నించే రోజుల్లో తినడానికి తిండి లేక, [illegible] మంచి నీళ్ళతో కొన్ని రోజులు పాటు పొట్ట నింపుకొన్నారంటే ఆశ్చర్యం కల్గక మానదు. అప్పటి నుంచే ఆయనలో పట్టుదల పెరిగిందనవచ్చు; అది క్రమశిక్షణగా మారి అంచెలంచెలుగా వెంట వుంది. ఆయన వ్యక్తిత్వాన్ని [illegible] సందేహం లేదు. మరే తెలుగు హీరో ఇప్పటి వరకు [illegible] గొప్ప రికార్డు స్థాయిలో 350 పై చిలుకు చిత్రాల్లో [illegible] రామారావు కొన్ని పాత్రలు [illegible] నటుడు మరొకరు లేరని వేనోళ్ళ ప్రశంస [illegible]. పౌరాణిక పాత్రలకు ఎస్వీ రంగారావును పేరును [illegible] ఎన్టీఆర్ వలె భిన్న పాత్రలను మెప్పించడంలో ఆయనది [illegible] అంత అందంగా పాత్రకు ఆయన అమరే వారు కారు.

ఎన్టీఆర్ [illegible] చిత్రంలో కృష్ణునిగా, వెంకటేశ్వర మహాత్మ్యంలో వెంకటేశ్వరునిగా, [illegible] చిత్రంలో [illegible] చిత్రంలో రాముడిగా, [illegible] కృష్ణునిగా, పాండవ వనవాసంలో భీమునిగా, శ్రీమద్విరాట పర్వంలో కీచకునిగా, అర్జునునిగా, [illegible] బృహన్నలగా, మహామంత్రి తిమ్మరసు చిత్రంలో శ్రీ కృష్ణ దేవరాయలుగా, దానవీర శూర కర్ణ చిత్రంలో కర్ణునిగా

> తెలుగు చిత్ర సీమలో ఎన్టీఆర్ బ్రతికినంత కాలం రారాజుగా వెలుగొందారు; ఆయన మెప్పించని పాత్ర లేదు; నిరూపించని నైపుణ్యమూ లేదు ధన్యజీవితమాయనది!

పామర సినీ జనాలకు భువిలో వెలసిన దేవుడు; పురాణ పురుషులను, కాలగతిన కలిసి పోయిన రారాజులను సాక్షాత్కరింప జేసిన మహానటుడు - ఎన్టీఆర్ తన నటనతో ఆ పాత్రలకు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. జానపద చిత్రాల్లో [illegible] ఇప్పటికీ ఏ కొత్త చిత్రం [illegible] తీసిపోదు. కుటుంబ కథా

ఎన్టీఆర్‌కు చాలా కాలం రాజకీయ మంత్రాంగం నెరిపిన వారు నల్లపురెడ్డి శ్రీనివాసులు [illegible] ఇద్దరి మధ్య ఏదో సీరియస్ సంభాషణ నడుస్తున్నప్పటి చిత్రం

చిత్రాల్లో గుండమ్మ కథ, మిస్సమ్మ, గుడి గంటలు, రక్త సంబంధం, చిట్టి చెల్లెలు, దేవత, ఆరాధన, [illegible] తమ్ముడు వంటివి పాటి. ఆయన స్వయంగా నిర్మించిన వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తీసిన బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రాలు ఆయనలోని చారిత్రక [illegible] సాక్ష్యాలు. పాత తరం నటీ మణుల్లో ఎస్. వరలక్ష్మి, అంజలీ దేవి, సావిత్రి, జమున, కృష్ణ కుమారి, దేవిక, జయలలిత ఎన్టీఆర్‌తో అంటకు [illegible] అమరే వారు. 1980 ప్రాంతంలో దర్శకులు రాఘవేంద్ర రావు, దాసరి నారాయణ రావులు రామారావు [illegible] దర్శకత్వం వహించిన అడవి రాముడు, వేటగాడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి, సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి వంటి

కొరవ 7 పేజీలో

కుబేరుడికి కుచేల సంతానం!

ఎన్టీ రామారావు తన మేనమామ కుమార్తె బసవతారకంను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లోనే వివాహం మాడారు. ఆ దంపతులకు 11 మంది సంతానం. వీరిలో ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. రామారావుకు ఆయన పిల్లలంటే వల్లమాలిన అభిమానం, సంతానానికి ఆయనంటే ఎనలేని గౌరవం, భయభక్తులు. కాని లక్ష్మీ పార్వతిని రెండవ వివాహం చేసుకొన్నాక ఆయన కుటుంబంలో కలతలు రేగాయి. తండ్రి [illegible] రథసారథిగా పేరు పొందిన ఆయన మూడవ కుమారుడు హరికృష్ణ తొలిసారిగా తండ్రికి ఎదురు తిరిగాడు. [illegible] లక్ష్మీపార్వతిని [illegible] ఎన్టీఆర్‌ను వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు చీల్చిన ప్రత్యేక వర్గంలో చేరాడు. [illegible] ఎన్టీ రామారావు హరికృష్ణ [illegible] వారి పట్ల అపరిమిత అభిమానం [illegible] వారి ముందు ప్రదర్శిస్తుండే వారు. ఎన్టీఆర్ సంతానంలో జయకృష్ణ అందరి కంటే పెద్ద వారు, సాయికృష్ణ, హరికృష్ణ, మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయ శంకర కృష్ణ మిగతా వారు. వీరిలో రామకృష్ణ, జయశంకర కృష్ణ [illegible] చదువుకొన్నా వృత్తిలో రాణించలేక పోయారు. మోహన కృష్ణ సినిమాటోగ్రాఫర్; జయకృష్ణ, సాయికృష్ణలు హోటల్ వ్యాపారం, ఎన్టీఆర్ ఎస్టేట్స్ నిర్వహణ చూస్తుంటారు; మొన్నటి వరకు వ్యవసాయం, సినిమా హాళ్ళు చూసు కొంటుండిన హరికృష్ణ ఇటీవలే రాజకీయాల్లో తండ్రికి వారసునిగా వచ్చారు. సినిమాల్లో [illegible] ఎన్టీఆర్ వారసునిగా కొనసాగుతున్న బాలకృష్ణ తండ్రి వలె తన వృత్తిలో పేరు ప్రఖ్యాతులు పొందేందుకు అవిరళ కృషి చేస్తున్నారు.

రామారావు కుమార్తెలలో లోకేశ్వరి మొదటి కుమార్తె. ఆమె భర్త జ్ఞానేశ్వర రావు పారిశ్రామిక వేత్త. రెండవ కుమార్తె పురంధరేశ్వరిని పార్లమెంటు సభ్యుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు వివాహం మాడారు. మామకు వెన్నుపోటు పొడిచిన అల్లునిగా చరిత్రలో మిగిలి పోయిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ మూడవ కుమార్తె భువనేశ్వరి భర్త. ఈ కుమార్తె అన్నా ఎన్టీఆర్‌కు ఎనలేని అభిమానమని చెప్పుకొంటారు. చివరి కుమార్తె ఉమా మహేశ్వరి ఇటీవలే అమెరికాలో ప్రొఫెసర్‌గా పనిచేసే శ్రీనివాస్‌ను రెండవ వివాహం చేసుకొన్నారు.

> పదకొండు మంది పిల్లలు; ప్రతి ఒక్కరి మీదా వల్లమాలిన అభిమానం; వారికి తండ్రి అంటే దైవంతో సమానం!

ఎన్టీ రామారావుకు 8 మంది మనుమరాళ్ళు, [illegible] మనుమళ్ళు, ఒక ముని మనవరాలు వున్నారు. ద్వితీయ కళత్రంతో సంతాన యోగం కల్గితే మహార్జాతకుడు పుడతాడన్న నమ్మకంతో ఎన్టీఆర్ లక్ష్మీపార్వతిని పెళ్లి చేసుకొన్నట్లు ఒకవాదన. కాని లక్ష్మీ పార్వతి అంతకు ముందే పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించు కోవడంతో మళ్లీ రీకెనలైజేషన్ చేసినా ప్రయోజనం లేకుండా పోవడంతో ఎన్టీఆర్ - పార్వతిలకు వారసుడు లేక పోయాడు.

కరువు కోరల్లో చిక్కి విలపిస్తున్న రైతాంగం!

నెల్లూరు జిల్లా కరువు కోరల్లో చిక్కి పోయింది; నీళ్లకు అలమటించి పోతూంది; పచ్చటి పైర్లు మాడి పోతున్నాయి; రైతు హృదయం క్షోభించి పోతూంది. విలవిల లాడి పోతున్నారు. విలపిస్తున్నారు రైతులు. గత సంవత్సరం వానలు మామూలుగా పడినట్లే పడినాయి. తుఫాన్ రాలేదని సంతోష పడ్డాము. కాని నీళ్లకు కటకట లాడి పోవలసి వస్తున్నది. ఇటు జిల్లా అటు నాన్ డెల్టాలు రెండింటిలోనూ అదే పరిస్థితి.

సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయింది కాబట్టి, ఏటాడికి కనీసం ఒక పంటకు దిగులు వుండదని జిల్లా రైతాంగం పెట్టుకొన్న నమ్మకం వమ్ము అయ్యింది. సోమశిల నిల్వైందని చెప్పే వానలు కురిసి నప్పుడు నీళ్లను సముద్రానికి వదిలారు. కాని అవసరం వచ్చేటప్పటికి ఆ రిజర్వాయర్‌లో వాడినన్ని నీళ్లు లేవు. శ్రీశైలం నుంచి [illegible]

జిల్లావార్తలు

[illegible] వదిలింది [illegible] నీళ్లు [illegible] కండలేరుకు వచ్చిన నీరు [illegible] పోయి వుంది. ఆ రిజర్వాయర్ [illegible] కూడా నిండలేదు. అటు మద్రాసుకు వెళ్లక, ఇటు రైతులకూ ఉపయోగ పడక వృథాగా పడివున్నాయి. అప్పుడే నీటిని పెద్ద పెద్ద మోటార్లు పెట్టి, పంప్ చేసి, కాలువలకు వదులు తారట. జరిగే పనేనా అది? ఎన్ని పంపులు పెడితే 3 టీఎంసీల నీరు తోడగలరు? అందు కవసరమైన పంపులు, కరెంట్ వసతి ఎక్కడున్నాయి? నీళ్లు పంపులు పెట్టి, తవ్వి, లిఫ్ట్ చేసి పంప్ చేసే వరకు పొలాల్లో పైర్లు ఎదురు చూస్తుంటాయా?

నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇప్పుడు నీరు ఇస్తున్నారు. కొద్ది గ్రామాలు మినహా తక్కిన వాటికి నీరందు తూంది. నర్సీపల్లి, జాఫర్ సాహెబ్

కొరవ 7 పేజీలో

పులివెందుల మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో

O.S. No. 306/95

రాయలసీమ గ్రామీణ బ్యాంకు, లింగాల, రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు -వాది

[illegible] నారాయణ, S/o. చిన్న [illegible] నాగన్న, లింగాల గ్రామం, లింగాల మండలం, కడప జిల్లా -ప్రతివాది

నోటీసు

వాది దావా [illegible] కోసం మీ పైన దావా దాఖలు చేసి యున్నారు. మీరు ఏమైనా ఆక్షేపణలున్న యెడల 6.2.1996 తేదిన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుప కోవలెను. లేనిచో పై దావా మీ పరోక్షములో తీర్మానించ బడును.

ఎస్. [illegible] రెడ్డి

వాది తరఫు న్యాయవాది

నెల్లూరు [illegible]

అన్నకు నివాళి

[illegible] గారి [illegible] నెల్లూరు [illegible] ఎన్టీఆర్ [illegible] హైదరాబాద్ [illegible] (19 తేది) [illegible] నెల్లూరులో [illegible] చంద్రబాబు [illegible] కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ [illegible] టౌన్‌లో పెద్ద ప్రదర్శన నిర్వహించారు.

[illegible]

ఎస్కీ వ్యాపారంలో పెద్ద తిమింగలాలు?

నెల్లూరు మండలం [illegible] గ్రామంలో 17 తేది [illegible] 37 [illegible] 1545 [illegible] ఎక్సైజ్ అధికారులు [illegible] 9 మందిని అరెస్ట్ చేశారు. ఎస్. రవీంద్ర రెడ్డి, [illegible] ఎక్సైజ్ అధికారులు [illegible] - ఏపన్ 09 ఇ 0320.

అయితే వీరు కేవలం బినామీ వ్యక్తులని; రాష్ట్రంలో, జిల్లాలో పదవుల్లో వున్న [illegible] ఎక్సైజ్ అధికారులు [illegible] పెద్ద పెద్ద తిమింగలాల ప్రమేయం లేకుండా [illegible] ఎక్సైజ్ అధికార్ల [illegible] చేయగలరు?

లక్ష్మిపార్వతి సభ రద్దు

ఎంతో ఆడంబరంగా [illegible] పెట్టిన లక్ష్మిపార్వతి నెల్లూరు సభ ఎన్టీఆర్ మరణం వల్ల రద్దయి పోయింది. [illegible] ఎన్టీఆర్ [illegible] సభ జరగ [illegible] ప్రాణం పోయింది. దురదృష్ట మంటే ఇదే!

నారాయణ రెడ్డి హఠాన్మరణం

ఉదయగిరి మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం.వి. నారాయణ రెడ్డి 15 తేది రాత్రి హఠాత్తుగా గుండె పోటుతో మరణించారు. ఆయన వయస్సు 61 సంవత్సరాలు.

[illegible]

సంతాపాలు

[illegible]

[illegible] ఎన్టీఆర్ [illegible] మునిసిపల్ ఛైర్మన్ శ్రీ [illegible] రెడ్డి.

ఎన్టీఆర్ [illegible]

[illegible] సంతాపం తెలియ జేశారు.

రామారావు [illegible] ఆంధ్ర రాష్ట్రం [illegible] - "[illegible] వాయుకుడు; శ్రీ [illegible]"

సజాగుడు

7 పేజీ కొరవ

[illegible] గారూ - మీరు [illegible] పాగించండి!

జిల్లావార్తలు

5 పేజీ కొరవ

కాలువలు [illegible] నీటిని సద్వినియోగం [illegible] తిరుగు తున్నారు. ఏ తూముకు ఎన్ని

[illegible] గ్రామాలలో అలజడిగా వుంది.

[illegible] రైతులు [illegible] ఇంకా తవ్వని ఎన్నో బయట పడలేదు.

తుమ్మగుంటలో మకరజ్యోతి ఉత్సవం!

[illegible] తుమ్మగుంట [illegible] 14 తేది [illegible] 15 తేది [illegible] చంద్ర శేఖరం పర్యవేక్షించారు.

పండుగ పూట జూదం, మద్యం జోరు!

అల్లూరు టౌన్‌లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని 13, 14, 15 తేదుల్లో జూదం ఊపందు కోగా, మద్యం విక్రయాలు పోరెత్తాయి. [illegible]

[illegible] 12 తేది [illegible] 400 [illegible] 600 [illegible]

బి.యిడి రిజల్ట్స్ ప్రకటింప చేస్తా: బల్లి

ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని విద్యానగర్, కావలి, నెల్లూరు, [illegible] బి.యిడి కళాశాలల్లో [illegible] పరీక్షలు వ్రాసిన విద్యార్థుల రిజల్ట్స్ ఇంకా ప్రకటించ లేదు. దీనివల్ల [illegible] బియిడి విద్యార్థులు 15 తేది గూడూరులో విద్యామంత్రి దుర్గా ప్రసాద్‌ను [illegible] 700 మంది విద్యార్థులు [illegible] ఎస్వీ యూనివర్సిటీ [illegible]

స్పందన లేని శ్రమదానం

వెంకటగిరి నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో శ్రమదాన [illegible] వెంకటగిరి ఎమ్మెల్యే [illegible] పలువురిని కదుపులా నవ్వించింది.

కందుకూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

E.P. 25/1992 : O.S. 59/1984

కొత్తపల్లి వెంకటరావు -వాది/DHR

Vs

మల్లెబోయిన రాములు -ప్రతివాది/JDR

యాలం ప్రకటన

పై నెంబరు దావా డిక్రీ మొత్తం, ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు గాను ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా భూమి పై కోర్టు వారి ఎదుట 24.1.1996 తేది, బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోగా వేలం వేయబడును. కావున కొనదలచిన వారు వచ్చి పాట పెట్టి వేలంలో పాల్గొన వచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, కందుకూరు రిజిస్ట్రీ మండలంలో చేరిన [illegible] గ్రామములోని భూమి వివరము.

పట్టా నంబరు 163, సర్వే నంబరు 26 యు 7.94 ట్లలో ప్రతివాది తాలూకు యు3.97ట్లు భూమికి హద్దులు: తూ: [illegible] వెంకయ్య భూమి; ద: [illegible] వారి పొలం; ప: మల్లెబోయిన [illegible] కొండయ్య భూమి; ఉ: మల్లెబోయిన రాములు భూమి కొంత వరకు, మల్లెబోయిన [illegible] కొండయ్య భూమి కొంత వరకు.

ఈ నాలుగు హద్దులలోని ప్రతివాది తాలూకు యు3.97ట్లు, లేక 1.6 హెక్టార్ల విస్తీర్ణము గల మెట్ట భూమిన్ని, యీ భూమికి [illegible] సంబంధించిన [illegible] హక్కులున్ను.

వాది క్రయం రూ. 4000/-

[illegible] గారి క్రయం రూ.27,800/-

[illegible], B.Sc., B.L.,

DHR తరపు అడ్వకేటు, కందుకూరు

జనసూర్యుడు

(మొదటి పేజీ తరువాత)

[illegible]

1983 [illegible] 1989 [illegible] 1994 [illegible] 1984 [illegible] 1995 [illegible] 1984 [illegible]

70వ [illegible]

[illegible]

ఈ మహోన్నత మూర్తికి మా ప్రగాఢ సంతాపం తెలియ జేస్తున్నాము.

కావలి వైద్యం

మొదటి పేజీ తరువాత

[illegible] 5.30 [illegible]

ఎన్టీఆర్

5 పేజీ తరువాత

[illegible] 80 [illegible] 1982 [illegible] 1983, 1985, 1994 [illegible]

సణుగుడు

4 పేజీ తరువాత

[illegible] 50 [illegible]

* * *

[illegible]

తరువాత 7 పేజీలో

వంశానికొక్కడు- 9వ పేజీ తరువాయి

[illegible]

-డాక్టర్ ఎ.దుర్గాప్రసాద్

షేర్ లోకం

2వ పేజీ తరువాయి

[illegible]

పంచాంగం

పండుగలు

26 తేది శుక్రవారం రిపబ్లిక్ దినోత్సవం
27 తేది శనివారం రథసప్తమి

ముహూర్తములు

22 తేది సోమవారం పగలు 11.35 గంటలకు మేష లగ్నమున గృహారంభ వ్యాపార ప్రారంభములకు

25 తేది గురువారం ఉదయం 4.44 గంటలకు ధనుర్లగ్నమున గృహారంభ, గృహ ప్రవేశ, వివాహములకు

27 తేది శనివారం ఉదయం 4.36 గంటలకు ధనుర్లగ్నమున గృహారంభ, గృహ ప్రవేశ వివాహములకు సుముహూర్తము లున్నవి.

జనవరి తిథులు

పుష్య బహుళ

తే 20 శని అమావాస్య రా.గ. 7.20 వ
తే 21 ఆది పాడ్యమి సా.గ. 5.20 వ
తే 22 సోమ విదియ సా.గ. 2.54 వ
తే 23 మంగళ తదియ ప.గ. 1.00 వ
తే 24 బుధ చతుర్థి ప.గ. 11.25 వ
తే 25 గురు పంచమి ఉ.గ. 10.08 వ
తే 26 శుక్ర షష్ఠి ఉ.గ. 9.24 వ

వ్రాయించినవారు శ్రీనివాసులు, ఎం.ఎ

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (I) Ltd. Nellore



పెళ్లిసందడి చిత్రంలో దీప్తిభట్నాగర్, శ్రీకాంత్

రౌడీలే నటులైతే సినిమా సూపర్ సక్సెస్!

ఇప్పటి తెలుగు సినిమా రంగం పరిస్థితులు ఎంత హాస్యాస్పదంగా ఉంటున్నా యంటే, ఇంకెవరికి ఎప్పుడూ సీరియస్‌గా ఉండే నిర్మాతలు కూడా జోకులు వేసు కుంటున్నారు. ఇటీవల ఒకాయన ఒక ప్రశ్న అడిగారు. కన్నడ చిత్రం 'ఓం' ఆధారంగా తెలుగులో తయారయ్యే చిత్రంలో నిజమైన గూండాలు, రౌడీలు నటిస్తున్నారట గా? బాగా ఆడుతుందా? అని? అందుకు ఒక నిర్మాత జవాబు: "సందేహ మెందుకు? ఇది వరకు రాజకీయ నేతలు నటించిన కొన్ని సినిమాలు బాగా ఆడాయి కదా? రౌడీలు నటించిన చిత్రమంటే అంత కంటే బాగా ఆడతాయి"

ప్రశ్న అడిగిన వ్యక్తి హహ హహ నవ్వి "అంతేకే. నువ్వెప్పుడు కొత్త చిత్రాన్ని ప్రారంభిస్తావ్" అని అడిగారు.

"ఏమయ్యా, నేను బాగుండటం చూసి ఓర్వలేవా? ఉన్నదంతా ఊడ్చి మళ్లీ సినిమాలో పెట్టి, నెత్తిన తుండుగుడ్డ వేసుకొని తిరగ మంటావా?" అని ఆ నిర్మాత ఈసారి కాస్త సీరియస్‌గానే అన్నారు.

రాజకీయ నాయకుల కంటే తీసి పోయారా వీధి రౌడీలు?

నిర్మాత భంగపాటు

ఇటీవల ఒక బడా నిర్మాత తానెలా నవ్వులో కాలేసింది చెప్పాడు. "ఇత్ బిఫోర్ దిస్ అవర్" అనే కొసమెరుపు అనుకోకుండా చూశాడట. పాలస్తీనా సమస్యల నేపథ్యంలో తయారైనది ఆ కథ. వెంటనే ఒక రైటర్‌ను బుక్ చేసి, మాటలు రాయించాను. మరో పంక పాటల రికార్డింగుకు ఏర్పాట్లు చేయించాను. నటులకు వివిధ శాఖల నిపుణులకు మొందికి పది లక్షల దాకా అడ్వాన్స్ ఇచ్చాను. ఒక రోజు ఏమీ తోచక పోతే 'క్రోవా' సినిమా కెళ్లాను. ఎంతాశ్చర్యం - నే చూసిన ఇంగ్లిషు సినిమాలోని ప్రతి సీనూ అందులో ఉంది. నాకేమో చేయడానికి తోచక సినిమా ఆయిపోయాక ఇంటికొచ్చి, మోచేతుల్లో

కొరవ 10 పేజీలో

పెద్ద హీరోలకు నేనంటే భయం-
చిన్న హీరోలు నాకు తగరు!

నా ప్రక్కన నటించేదెవరు?

ఒక తమిళ చిత్రం షూటింగులో విజయ శాంతి కసిసంచింది. "తమిళ చిత్రంలో నేను నటిస్తున్నందుకు ఆశ్చర్య పోతున్నారా? నాతో బిగ్ బడ్జెట్ చిత్రాలను తీసే తెలుగు నిర్మాతలు ఇప్పుడెవరున్నారు? నా ప్రక్కన నటించే హీరో ఎవరూ దొరకరు. నా పాత్ర సినిమాను డామినేట్ చేస్తుంది కదా? అది భయం పెద్ద హీరోలకు. ఇక చిన్న హీరోలు నా పక్కన ఆనరే ఆనరు కదా? ఈ తమిళ సినిమా కంపెనీ వారి కథ నాకు బాగా నచ్చింది. నా పాత్ర చాలా బాగుంది. అందుకే ఒప్పుకున్నా. ఇందులో నేను సిబిఐ ఆఫీసర్; నేడు ప్రపంచ మంతా ఎయిడ్స్, డ్రగ్స్, బాంబ్స్ వంటి భయానక వాతావరణం నెలకొని ఉంది కదా? వీటిని ఒక సిబిఐ ఆఫీసర్ ఎలా ఎదుర్కొంటుందో తెలిపే చిత్రం. హీరోయిన్ ఓరియంటెడ్ సబ్జెక్ట్ కనుక ఇందులో కూడా హీరో ఎవ్వరూ లేరు. ఇది తప్పకుండా తెలుగులోకి డబ్ అవుతుంది" అంది విజయ శాంతి.

నాయుడు గారి కుటుంబం

డి. రామా నాయుడు గారి కుటుంబం పెద్దది. స్టూడియో, రికార్డింగ్ థియేటర్, పంపిణీ విభాగాలతో పాటు త్వరలోనే పోస్టర్లు ముద్రించే ముద్రణా లయాన్ని నెలకొల్ప నున్నారు. వీటన్నింటినీ నడిపేందుకు వ్యాపారం చేస్తుండాలి. అందుకే ఆయన చక్కని కథ దొరికే వరకు చిత్ర నిర్మాణానికి పూనుకోరు. ప్లాన్ ప్రకారం చిత్ర నిర్మాణం జరుపు తారు. మిగతా సంస్థల్లో అందరూ పుచ్చుకొనే పారితోషికాల కన్నా ఈయన సంస్థలో ఇచ్చే పారితోషికాలు చాలా తక్కువ. అయినా ఈయన సంస్థ తయారు చేసే చిత్రాలలో నటించడానికి అందరూ ఉబలాట పడుతూంటారు. కొత్తగా ఈయన నాయుడుగారి కుటుంబం చిత్రాన్ని ప్రారంభించారు. "వేరు పడిన వేలు" అంటూ ఉమ్మడి కుటుంబం నుంచి మన వాళ్ళు ఇలా ఒక దారిగా విడిపోవాలని చూస్తూంటే, విదేశాలలో స్థిరపడిన మన భారతీయులు ఒక దశలో సమిష్టి కుటుంబంలోని మాధుర్యం పొందడానికి మన దేశానికి

విజయశాంతి ఎదుర్కొంటున్న ఇరకాటం!

తిరిగొస్తుంటారు. ఇటువంటిదే ఈ కథ" అన్నారు ఈ చిత్రానికి దర్శకత్వం వహించ బోయిన సుబ్బారావు. ఈ

చిత్రంలో కృష్ణంరాజు, మమన్, సత్యనారాయణ, చంద్ర మోహన్, శివ

కృష్ణ, శ్రీహరి, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, గుండు హనుమంత రావు, సుబ్బరాయ శర్మ, చిట్టిబాబు, ధర్మవరపు

సుబ్రహ్మణ్యం, సంఘవి, ప్రభ, స్వర్ణ, జయంతి, అన్నపూర్ణ, జయలలిత, రజిత,

శివ పార్వతి, వినయ పాత్రధారులు. మాటలు: పరుచూరి సోదరులు, సంగీతం:

మాధవపెద్ది సత్యం. ఇది

రామానాయుడు నిర్మించే 93వ చిత్రం. చివరి షెడ్యూల్ ఏప్రిల్ 1 నుంచి 10 వరకు విదేశాలలో జరుగు తుంది.

చిక్కటి కథ, చక్కని కథనం, చురుకైన బాలకృష్ణ నటన

వంశానికొక్కడు

మంచివాడు, మానవతను పంచి పెట్టే వాడు, తాను బాధ పడుతూ ఇరుగు పొరుగుల బాధలను ఆదుకునే వాడు న్యాయం కోసం పోరాడే వాడు ఇటువంటి బుద్ధిమంతుని లక్షణాలు పొందిన కుమారుడు వంశానికొక్కడున్న చాలు. అటు ఆ వంశమూ, ఇటు సమాజమూ బాగు పడుతుంది. ఇటువంటి ఆదర్శవంతమైన ఒక యువకుని ఆధారం చేసుకొని శ్రీమతి అనిలా కృష్ణ శరత్ దర్శకత్వంతో "వంశానికొక్కడు" చిత్రం నిర్మించింది.

ఈ చిత్రంలోని ఆదర్శ వంతుడైన ఆ యువకుడు చక్రపాణి (సత్య నారాయణ) అనే పారిశ్రామిక వేత్త ఏకైక కుమారుడు రాజా (బాలకృష్ణ). తనకు ఒక్కడే కుమారుడు కావటంతో చక్రపాణి రాజాను చాలా గారాబంగా పెంచాడు. శ్రీమంతుల బిడ్డ కావడంతో ఏ బాధ్యతలూ పట్టించు కోకుండా జాలీగా కాలక్షేపం చేస్తుంటాడు రాజా. విశ్వంగా తిరుగుతూ వున్నా రాజాకు తన చెల్లెలు నిర్మల (మధుబాల) అంటే ఎంతో ప్రాణం.

చక్రపాణి ఫ్యాక్టరీలో పనిచేసే కార్మిక నాయకుడు (బాలయ్య) కుమారుడు భాస్కర్‌ను నిర్మల ప్రేమిస్తుంది. పెళ్ళి చేసుకోవాలను కుంటుంది. ఈ పెళ్ళి చక్రపాణికి యిష్టం లేదు. చక్రపాణి ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మిక నాయకునికి ప్రమాదం జరిగి కాలు పోగొట్టు కుంటాడు. కార్మిక నాయకుని ఉద్యోగాన్ని అతని కుమారుడు

గిద్దలూరు గోపాలరావు

భాస్కర్‌కు యిస్తారు. భాస్కర్ నిర్మలను పెళ్ళాడకుండా చేసేందుకు చక్రపాణి పంపిన గూండాలు అతణ్ణి చావగొడతారు. ఆ తర్వాత భాస్కర్ చంప బడతాడు. భాస్కర్‌ను చంపించింది తన తండ్రి చక్రపాణేనని రాజా నిర్ధారించు కుంటాడు. తండ్రీ కొడుకుల మధ్య సఖ్యత, ప్రేమ దూర మవుతాయి. తండ్రి ధనాపేక్షతో కూడిన ఆశయాలకు, అభిప్రాయాలకు దూరంగా వుండాలను కుంటాడు రాజా. చనిపోయిన కార్మిక నాయకుని కుటుంబాన్ని ఆదుకోవాలను కుంటాడు. తన తండ్రితో సంబంధాలు తెంచుకొని కార్మిక

కొరవ 8 పేజీలో

పేరు గొప్ప తప్ప ఏ పసా లేదు!

ధర్మ చక్రం

గత సంవత్సరం సరైన చిత్రాలు లేక కేవలం ఒకే ఒక చిత్రంలో నటించి సరిపెట్టుకొన్న హీరో - విక్టరి వెంకటేష్‌కు ధర్మచక్రం చిత్రం ద్వారా ఈ సంవత్సరం శుభారంభం అందించాలని ఆయన తండ్రి నిర్మాత రామానాయుడు చేసిన ప్రయత్నం సఫలం కాలేదు. విదేశాల్లో షూటింగ్, గ్లామర్ హీరోయిన్ల తైతక్కలు, పేరున్న సహధారా నటుల్లో ఏ ఒక్కరూ పనలేని కథను గట్టెక్కించ లేకపోయారు. కథా నాయకుడు నీతి, నిజాయితీ గల తెలుగు బిడ్డ న్యాయవాదని చెప్పేందుకు దర్శకుడు చిత్రం మొత్తం మీద ఒకే సన్నివేశం కల్పించాడు. అందులోనూ సాక్ష్యాలు సృష్టించడం కోసమని చెప్పి కోర్టులో సిగరెట్ త్రాగడం, గడ్డం దువ్వ కోవడం వంటి చౌకబారు ఎత్తుగడలు ప్రదర్శిస్తాడు. తల్లి మాటకు ఎదురు

అల్లూరు రహీం

చెప్పలేని అసహాయతతో, అన్యాయం అని స్పష్టంగా తెలిసినా, ఆ కేసును ఒప్పుకొని వాదించడంతో నిజాయితీ న్యాయవాది పాత్రలోని ఔచిత్య మేమిటో అర్థం కాదు. పైగా తెలుగు సినిమాలోని పాత బొమ్మల్లా హీరోయిన్‌ను రైలు ప్రమాదం నుంచి రక్షించను పోయి, హీరో ఫెన్సింగ్ తీగల్లో చిక్కు కుంటాడు. భారత దేశంలో ఎన్ని రైల్వే స్టేషన్లలో రైలు పట్టాల అవతలే ఫెన్సింగ్ తీగలున్నాయో దర్శకుడినే అడగాలి. పవిత్రమైన దేవాలయంలో అమ్మాయిలను టీజ్ చేస్తే వచ్చిన హీరోను అతని తల్లి బాగా దర్శనం చేసుకొన్నావా అని ప్రశ్నించడం, సమాజంలో తల్లి కొడుకుల బంధానికి మధ్య ఇటువంటి మాటల చిత్రీకరణలో దర్శకుని భావమేమిటో అర్థం కాదు. హీరోయిన్ ఆకారంగా ఆత్మహత్య, దాన్ని

కొరవ 11 పేజీలో

నెల్లూరు సంగతులు

4 పేజీ తరువాయి

[illegible] కొనసాగుతున్నారు. తెలుగు [illegible] ఉపాధ్యాయులకు ఈ నెల 21 తేది నుండి 27 తేది వరకు 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలియ జేస్తున్నారు.

40 మండలాల్లో కరవు

జిల్లాలోని 40 మండలాల్లో ఆకాల కరువు వల్ల వరి, జొన్న, మినుము, పెసలు, [illegible] పంటలు నాశనమయ్యి 200 కోట్ల రూపాయల మేరకు రైతులు నష్ట పోయినట్లు [illegible] కార్యదర్శి పి.హెచ్. వరదయ్య చెప్పారు. ప్రభుత్వం ప్రస్తుత వాస్తవ పరిస్థితిని గమనించి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదిక మీద 20 కోట్ల నిధులను వెచ్చించి [illegible] సమావేశంలో డిమాండ్ చేశారు. అల్లూరు, కొడవలూరు, కోవూరు, [illegible], బుచ్చి, ఇందుకూరుపేట మండలాల్లో వేల ఎకరాల్లో వేసిన వరి పైరు నీరు లేక ఎండి పోతున్నట్లు చెప్పారాయన. ఈ మండలాల్లో పైరును రక్షించేందుకు సబ్సిడీ పై విద్యుత్ మోటార్లు, ఆయిల్ ఇంజన్లు రైతులకు సరఫరా చేయాలన్నారు. 500 కోట్ల రూపాయల వ్యయంతో 35 టి.ఎం.సి.ల నీరు నిల్వ వుండేలా సోమశిల ప్రాజెక్టును రూపొందిస్తే దీని ద్వారా ప్రస్తుతం 12 టి.ఎం.సి.ల నీరు మాత్రమే జిల్లాలోని భూములకు వుపయోగ పడుతున్నట్లు వివరించారు. జిల్లాలోని పెద్ద కాలువల నిర్లక్ష్యం వల్ల చెట్ల నీరు వృధా అవుతున్నట్లు చెప్పారు. సోమశిల దక్షిణ, ఉత్తర కాలువలకు లైనింగ్ లేక పోవడం వల్ల ఆత్మకూరు చెరువుకు 250 క్యూసెక్కుల నీరు వదిలితే 50 మాత్రమే చివరకు వచ్చి చేరుతున్నదని చెప్పారు. కలిగిరి రిజర్వాయరు క్రింద చివరకు 85 వేలకు ఎకరాలు సాగులో వుండగా, ప్రస్తుతం 1.50 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని, కాని డ్రైన్లు మాత్రం లేవని జిల్లాలోని పైడేరు, మలిదేవి, అల్లూరు, ఛానల్లు, 41 మైనర్ డ్రైయిన్ల మరమ్మత్తుల వల్ల ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. నీటి పారుదల శాఖకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్‌లో 1,200 కోట్ల రూపాయలకు గాను 600 కోట్లు చంద్రబాబు కేత [illegible] ఆయనకు రైతులు పై వున్న ప్రేమను వెల్లడి చేస్తుందని వర్మ గర్వంగా వరదయ్య విమర్శించారు.

పి.హెచ్. సెటీచర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

ఎస్.సి. ఎస్.టి. తెగల్లో అంగ వైకల్యం గల అభ్యర్థులకు సంబంధించిన పరిమిత ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ వ్రాత పరీక్షల్లో, అర్హత పొందిన వారికి ఇంటర్వ్యూలు 21, 27 తేదీల్లో [illegible] మీటింగ్ హాల్‌లో నిర్వహిస్తారు. 95 డిసెంబరు నెలలో నిర్వహించిన డి.యస్.సి. తెలుగు [illegible] గ్రేడు - 2 హిందీ పండిట్ల నియామకాలకు వ్రాత పరీక్షలో అర్హత పొందిన వారు ఈ మౌఖిక పరీక్షకు హాజరు కావాలని డి.ఇ.ఒ. నాగేశ్వర రావు

కళాకారుడికి పూర్వ జన్మ సుకృతం వుండాలి!

సాంస్కృతిక సంస్థ కళామిత్ర 13వ వార్షికోత్సవం రేబాల పద్మావతమ్మ మహిళా గ్రంథాలయంలో 14 తేదీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా జడ్జి ఎల్. అప్పారావు మాట్లాడుతూ కళాకారుడు కావాలంటే పూర్వ జన్మ సుకృతం వుండా లన్నారు. తాను కూడా ఒకప్పుడు కళాకారుడినని చెప్పి ప్రస్తుతం కళా రంగానికి ప్రోత్సాహం లేక పోవడం పట్ల ఆవేదన వ్యక్త పరిచారాయన. సంస్థ కార్యదర్శి వైద్యుల శ్రీనివాస రావు మాట్లాడుతూ నాటకం క్షీణించ లేదని, కళాకారుల్లో స్థిరమైన పరిపతి, చిత్తశుద్ధి లోపించినట్లు చెప్పారు. కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎ. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. నటుడు వి. రాధాకృష్ణ మూర్తి, కవి మోనాలను సంస్థ సన్మానించింది. సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి శైలజా రెడ్డి తొలుత స్వాగతం చెప్పారు.

ఎల్.ఐ.సి. డివిజన్ ఆఫీసుకు శంకుస్థాపన

నెల్లూరు ఎల్.ఐ.సి. డివిజన్ ఆఫీసుకు 22 తేది శంకుస్థాపన చేయనున్నారు. ప్రస్తుతం ఎల్ఐసి సిటీ బ్రాంచ్ ఆఫీసు వెనుక వున్న స్థలాన్ని ఎల్.ఐ.సి. కొనుగోలు చేసి భవనం నిర్మిస్తున్నది. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి. మేనేజింగ్ డైరక్టర్ ఆర్. కోటాద్రి, జోనల్ మేనేజర్ జి. కృష్ణమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సాంబశివ రావు పాల్గొంటారని సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎ. గుప్త తెలియ జేస్తున్నారు.

మూలస్థానేశ్వర ఆర్ట్స్ సాంస్కృతిక పోటీలు

మూలాపేటలోని మూలస్థానేశ్వర కల్చరల్ ఆర్ట్స్ తన 34 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ సాంస్కృతిక పోటీలను 21 తేది టౌన్‌హాల్‌లో నిర్వహిస్తుంది. సినిమా పాటలు, లలిత సంగీతం, జానపద నృత్యాలు, అన్నమాచార్య కీర్తనల్లో పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు

లిస్తారని నిర్వాహకుడు సి.హెచ్. చంద్రయ్య తెలియ జేస్తున్నారు. ఎంట్రీలను పోటీలు జరిగే రోజు ఉదయం నుంచి టౌన్ హాల్ వద్ద స్వీకరిస్తారు. బహుమతి ప్రదానం

అనంతరం మూలస్థానేశ్వర కల్చరల్ ఆర్ట్స్ సంస్థ వారు మదురూపిలో మల్లిపూలు, కేజా అంకులు మెమోరియల్ ట్రస్ట్ వారు స్వరాజ్యం నాటిక ప్రదర్శిస్తారు.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాయి

10 వేల రూపాయల జామీను మీద 19 తేది వరకు విడుదల చేస్తూ, ప్రతిదినం పోలీసు స్టేషనులో హాజరు పడ వలెనని షరత్తు చేసిరి.

అగ్రహారం కేసువద్ద పక్షపు కేసు 15 తేది నుండి విచారణ జరుగు చున్నది. 18 తేదీ (ఆ దినం) పూర్తి కావచ్చును. పై రెండు కేసులు 13 తేది జడ్జి మెంటుకు వాయిదా.

మాకలపాటి రామిరెడ్డి పక్షపు కేసులో మద్రాసు నుండి వకీలు ఏ.టి. రంగ స్వామయ్యంగార్ వచ్చిరి. వీరికి దినమునకు [illegible] ఫీజు రూపాయలట. ఆ దినాలకు 3 వేలు - అగ్రహారం పక్షం, మద్రాసు వకీలు రాజగోపాలాచారి గారికి దినం 1కి రూ. 400 లట. మన పల్లపాటి చంద్రయ్య [illegible] చెప్పుచున్నారు.

గుడ్డల సభ

13 తేది సాయంత్రం బహిరంగ సభ జరిగింది పైగా వారి అధ్వర్యాన. గుడ్డల కొలువు - అధికార్ల అనేక లోపాల గూర్చి కొందరు [illegible] నించారు. కొందరు గట్టిగా అరిచారు. తీర్మానలేమీ జరగ కుండానే సభ విలువ లెద్దది. టవునులో గుడ్డల వర్తకుల సంఘమొకటి రిజిష్టరు కాబడినది. జిల్లా సంఘానికి, యీ టవున్ సంఘానికి కొంత స్పర్ధ వుంది. జిల్లా సంఘంలోని మాజీ ఆఫీసు బేరర్ల కృషితో టవున్ సంఘ మొకటి ఏర్పడదంటారు. అది ఎంత వరకు నిజమో తర్వాత విచారించి చెపుతాను. కాని ఈ టవున్ సంఘము టెక్స్‌టైల్ ఆఫీసరును సపోర్టు చేసేటట్లు కనిపిస్తుంది. అలాంటప్పుడు వారి కృపా కటాక్షం యీ సంఘం మీద వుండడం స్వభావమే కదా!

ఈ రెండు సంఘాలు వ్యక్తి ద్వేషాలతో సంఘర్షణ పడక, చేతులు కలిపి ప్రజా సేవ చేయుమని మా సలహా. దానిలోనే స్వసేవా గూడా వుంది.

అవి-ఇవి

వెన్నెలకంటి రాఘవయ్య గారి వియ్యంకుడున్నూ, మాజీ మంత్రిన్నీ అయిన వి.వి. గిరి గారు సకుటుంబంగా నెల్లూరు విచ్చేశారు. యానాది సంఘం, మోటారు లేబర్ యూనియన్, వర్తక గుమాస్తాల సంఘం, బండ్ల వాళ్ల సంఘం, మున్నగునవి సన్మానించారు. 14 తేది తిప్పరాజు సత్రం వద్ద సభ జరిగింది. పకీర్ల సంఘం, గోపాలు రెడ్డి గారు టీ యిచ్చారు. 15 రాత్రి మసులోటులో సభ, గూడూర్లో సభ, మైకా వర్కర్సు సన్మానం, సభ, మున్నగు కార్యక్రమం నడిచింది. వారి ఉపన్యాసాలలో రాబోవు స్వరాజ్య స్వరూపము, కమ్యూనిష్టుల కుతంత్రాలు మున్నగు విషయాల గూర్చి ముచ్చటించిరి.

వ్యభిచారులు - దొంగలు

టవునులో వ్యభిచార నిర్మూలనకు, జేబు దొంగతనాల రూపు మాపుటకు పోలీసులు గట్టి చర్యలు గైకొనటం అవసరం. టవున్ చాలా గబ్బు పట్టుతూన్నది పింప్లతోటి. అధికారులు చర్య పుచ్చుకోవాలి.

-విమర్శకుడు

కరువు నివారణకై కాటకం

"వాయిదులపేట గతి రెండింతల సిరి దూరమ్మైంది. ఇళ్ళో పదిమంది గ్రామాలలో బియ్యం గింజ లేదు. బాగా పండే ప్రాంతమని భ్రమపడి పై నుంచి అధికార్లు బియ్యం పంపటం లేదు. ప్రతి దినం రాయల్టీల వాయిదాల [illegible] జూస్తే అన్నార్తుల అరుపులు [illegible]" అంటాడు బజారు చెట్టి.

అల్లూరు రిక్విజిషన్

నెల్లూరు జిల్లాలో కరువు బాధా నివారణ ప్రయత్నంలో, అధికారులు అనేక రకాల చర్యల నవలంబిస్తున్నారు. అల్లూరు మున్నగు చోట్ల ధాన్యం రిక్విజిషనింగ్ మొదలు బెట్టారు. కాని రిక్విజిషనింగ్‌లో ఒక [illegible] గాని, ఒక నియమం గాని పాటించక, విచక్షణా రహితముగా, యెవరి దగ్గర యెంత ధాన్యం వుంటే, అంత ధాన్యాన్ని రిక్విజిషన్ చేస్తున్నారు.

కాసులను కొల్ల గొట్టుటకు వేయుటకు ఆనే సామెత వుంది గదా! సరిగా అదే పంథాని యీ అధికారుల పైబడి.

పత్రికాధిపతుల సమావేశం

జిల్లాలో బియ్యం పరిస్థితి అనంత్రపై కరంగా వుందనీ, కరువు పరిస్థితి ఏర్పడిందనీ గుర్తించిన కలెక్టరు గారు, ఆహార పరిస్థితిని చక్క పరుచుటకు గైకొన్న చర్యలను, గైకొనవున్న చర్యల గురించి వారాని కొకసారి గాని, లేక పదిహేను రోజుల కొకసారి గాని, పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుట ద్వారా ప్రజలకు వినిపించుట అవసరం.

ఇతర జిల్లాల నుండి యిన్ని టన్నుల బియ్యం దిగుమతైనవని, దాన్ని ఎక్కడెక్కడికి పంపించి నదీ గూడ తెలియ జేయుట దొంగ మార్కెట్ నిరోధమునకు అవసరం.

దిగుమతులు కావాలి

దిగుమతి చేయక జిల్లాలో వున్న ధాన్యంతోనే సరిపుచ్చ దామనుకుంటే మాత్రం పరిస్థితి వుగ్ర రూపం దాల్చి తీరుతుంది. జిల్లాలో వున్న సర్‌ప్లస్‌ను మించి అనేక టన్నుల బియ్యం అధికార్ల అజాగ్రత్త, అనేక లోపాల వల్ల యితర చోట్ల ఎగుమతై పోయింది.

ఇక యిపుడు రిక్విజిషనింగ్‌కు దిగినా ధాన్యం సరిగా చిక్కక పోవటమే గాక, ధాన్యం చేతిక్కించుకొను తాపత్రయంతో రైతుల కూటి గింజలు గూడ వదలకుండా రిక్విజిషన్ చేస్తున్నారు.

సినిమా

9 పేజీ తరువాయి

తల దాచుకొని కూర్చుంది పోయాను. మర్నాడు అందరికీ వర్తమానం పంపాను - నేనే కథ తయారు చేస్తున్నాం. కొంత క్రైమ్ వస్తుంది అని. ఎటూ వాళ్ళు అర్టిస్టులు తిరిగిచ్చారు కదా?" అంటూ నెత్తి రాసుకున్నారా నిర్మాత.

తమిళంలో "విష్ణు"- తెలుగులో "హరికృష్ణ"

ఏ పేరు పెడితే జనాన్ని బాగా ఆకర్షించ దానికి వీలవు తుందోనని మన చిత్ర నిర్మాతలు రకరకాల పేర్లు కనిపెడు తుంటారు. ఎవరికి ఏదో ఒక పేరు ఖాయం చేస్తారు. "విష్ణు" అనే తమిళ చిత్రాన్ని తెలుగులోకి డబ్ చేస్తూ "మిస్టర్ హరికృష్ణ" అని పేరు పెట్టడం వల్ల నాలుగు డబ్బులు వస్తాయని ఆశ.

[illegible] కోరుతున్నారు. క్లైమాక్స్ పాట్లుగా హీరో పిలుపు తల్లి కోర్ట అభ్యంతరాలు, తల్లి ఎస్.ఎ. చంద్రశేఖర్ దర్శకుడు.

రమ్యకృష్ణ అన్ని భాషల్లోనూ నటిస్తుందట

"నటి అని పేరు తెచ్చుకున్నాక ప్రాంతీయ భాషల్లో నటిస్తేనే తృప్తి కలుగుతుంది. 'అమ్మోరు' చిత్రంలో చాలా మంది అభిమానులు రమ్యకృష్ణ కనిపించ లేదట. ఆ పాత్ర కనిపించిందని ప్రశంసల వర్షం కురుస్తుంటే, నా జీవితానికి ఒక ఆ పాత్ర చాలు అని నటనకే స్వస్తి చెప్పాలని పించింది కూడా. కానీ, నేను నటించడం మానేస్తానంటే ఎవరూరు కుంటారు?" అంది రమ్యకృష్ణ నవ్వుతూ.

అనసూయమ్మ గారి అబ్బాయి

మనకు రచయితలు లోపించినంత మంది ఉన్నారు. సినిమాకు పనికి వచ్చే కథ ఎవరైనా ఇస్తారా అని ఇంత కాలం ఎదురు చూశాను. ఇచ్చినా రిస్కే. ఇంకో భాషలో విజయ వంతమైన కథను తీసుకోవడమే మేలు అనిపించింది. 'ముత్తుకాము' అనే తమిళ చిత్ర కథ మాకు నచ్చింది. రైట్స్ తీసేసు కున్నాం అన్నారు వెంకట్రామన్. ఈయన దర్శకత్వం వహించే చిత్రంలో శారద, వినోద్ కుమార్, బ్రహ్మానందం, ఎ.వి.ఎస్ పాత్రధారులు.

ఎ.వి.ఎం. చిత్రంలో అక్కినేని నాగేశ్వర రావు

ఎ.వి.ఎం. సంస్థ స్వర్ణోత్సవ సందర్భంగా తెలుగు, తమిళ, హిందీ భాషలలో ప్రభుదేవా హీరోగా తయారౌతున్న "మెరుపు కలలు" చిత్రంలో ఒక కీలకమైన పాత్రను తెలుగులో అక్కినేని నాగేశ్వర రావు, తమిళంలో శివాజీ గణేశన్, హిందీలో దిలీప్ కుమార్ నటించ నున్నారు.

దర్శక నిర్మాతలారా- కళ్ళు తెరవండి!

చిత్ర సీమ జబీవల ఒక ప్రవాహంలో కొట్టుక పోతోంది. హంగామా, ఆర్భాటాలు, పరస్పర పొగడ్తలు, గోరంతలు కొండంతలు చేసే పత్రికా ప్రకటనలతో జనం సినిమాల వైపు ఆకర్షితులు కారేదని బాగా తెలిపోయింది నిజమే. నాటికీ, నేటికీ

ప్రేక్షకుల్లో ఎంతో మేధ పెరిగి పోయింది. స్టెప్పు, మ్యూజిక్, ఫైట్స్ వల్ల సినిమాలు బాగా ఆడరాయనే అభిప్రాయం ఎంత పొరపాటో నిరుయ రుజువైంది. ఎదంటే అది చూసే స్థితిలో ప్రేక్షకులు లేరు. మరో వంక శాటిలైట్ ఛానెల్స్‌లో అందర్నీ ఆకట్టుకొనే కార్యక్రమాలు

ప్రసార మవుతున్నాయి. చిత్ర కథ బాగుంది, సినిమా చూసొచ్చిన వారు బాగుంది అనే మౌత్ పబ్లిసిటీ వల్లే చిత్రాలు ఆడే రోజులు వచ్చేశాయి. దర్శక నిర్మాతలు తమ దృష్టినంతా కేవలం కథ మీద కేంద్రీ కరించాలి. అంతేతప్ప, అన్నైనా మెల్లో నంతే.

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

పెంటే ఒక శీలం వెతిలో పుంటాలునడం లాక్షం కాదు. రాష్ట్ర విద్యా మంత్రి తిల్లా లాకు కావడం, హార్డ్ టింగ్ మంత్రి విహారణ పద్ధతిలో తరగాల వుంచడం వల్ల తారర్థులు కాలీజ స్వతంపారాం పై నమ్మిన విచారణకు ఆదేశించాలి అప్పటి వరకు అప్పటున్న కమిటీని రద్దు చేయించి ప్రత్యేక అధికారిని నియమించాలని మనవి.

నెల్లూరు -కె. నారాయణ శెట్టి

శ్రమదానం - సామాజిక స్పృహ

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 తేది నుండి 7 తేది వరకు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమం విజయవంత మైందనడంలో సందేహం లేదు. 40 సంవత్సరాల క్రితం మహాకవి శ్రీశ్రీ చెప్పిన శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీకగా ఈ కార్యక్రమం జరిగింది. ఇందిరా గాంధీ ప్రతిపాదించిన శ్రమయేవ జయతే కార్యక్రమానికి ఈ కార్యక్రమం పరాకాష్ఠని చెప్పొచ్చు. ఈ కార్యక్రమం వల్ల గ్రామాల్లో ఏళ్ల తరబడి పేరుకొని గ్రామాల్లో పోయి వున్న ఎన్నో సమస్యలు తీరి, చైతన్య వంతమైన వాతావరణం ఏర్పడింది.

విడవలూరు -వి.వెంకట రావు

నదీజలాల పంపిణీ కేంద్రం తీసుకోవాలి

ప్రతి చిన్న విషయాన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థానికి వుపయోగించు కొంటున్నాయి. కావేరి జల వివాదం వల్ల తమిళ నాడులో తమిళులకు కన్నడ రాష్ట్రంలో పునీత ప్రార్థన మయ్యింది. మన రాష్ట్రానికి గూడా కృష్ణా - గోదావరి నది జలాల విషయం సమస్యగా మారుతున్నది. కేరళ రాష్ట్రం కూడా కావేరి జలాల విషయమై పేచీ పెట్టింది. ప్రాంతీయ ధోరణులు గల రాజకీయ పార్టీలకు జాతీయ ప్రయోజనాలు పంట బట్టడం లేదు. దీనివల్ల దేశం భవిష్యత్తులో ఎన్నో సమస్యలు ఎదుర్కొనేట్లుంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నదీ జలాల విషయమై సమగ్ర చట్టం చేసి, జలాల పంపిణీ బాధ్యతను తాను స్వీకరిస్తే మంచిది.

నెల్లూరు -పి. కరుణ

స్వతంత్ర పార్కులో టివి చెడిపోయింది

నెల్లూరు టౌన్‌లో నాలుగు వెల్లువున్న పార్కు స్వతంత్ర పార్కు. పామాన్యులు సాయంత్రం వేళ కాస్త సేద దీరి కబుర్లు చెప్పుకొనేందుకు ఇంతకు మించి టౌన్‌లో మరెక్కడా స్థలం లేదు. ఈ పార్కులో చాలా రోజుల క్రితం మున్సిపాలిటి ఒక టివిని ఏర్పాటు చేసింది. కాని ఈ టి.వి. గత ఆరు నెలలుగా పని చేయడం లేదు. దీనివల్ల ఇళ్లలో టివిలు లేని వారు వార్తలు వినేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మునిసిపల్ ఛైర్మన్ సామాన్యుల బాధ అర్థం చేసుకొని వెంటనే అక్కడ టి.వి. రిపేరు చేయించాలని మనవి.

నెల్లూరు -కె.ఎస్. రావు

కావలిలో ట్రాఫిక్‌కు అంతరాయం!

నెల్లూరులో ట్రాఫిక్ గురించి పట్టించుకొనే నాథుడే లేడు. కావలిలో పరిస్థితి విలయం. ముఖ్యంగా పేటలో రోడ్డు కిరుకు వల్ల ట్రాఫిక్‌కు ట్రంకు రోడ్డు వైపు మళ్లించడంతో అక్కడ షాపింగ్‌కు వెళ్లే వారు సమస్యలు ఎదుర్కొంటున్నారు. కావలిలో రోడ్డు మధ్యన కార్లు జీపులు ఆపి వుంటున్నారు. రిక్షా పోవడానికి కూడా సందు వుండడం లేదు. ఎప్పుడూ ట్రాఫిక్ జామే. కావలిలో కొనన బంక్‌లలో బండ్లు నిలపరాదు అని వున్న బోర్డును పీకి పారేసి వరుసగా, పక్కడి బండ్ల వారు, పండ్ల వ్యాపారులు వారులు టీకి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నారు. పోలీసులకు ఇదేమీ పట్టక పోవడం అన్యాయం.

నెల్లూరు -పి. అరుణకుమారి

మళ్లీ విద్రోహ ఘటన

పశ్చిమ బెంగాల్‌లోని పురులియా ప్రాంతంలో అక్రమ ఆయుధాల జార వేత మరచిపోక ముందే కేరళ రాష్ట్రంలో దొరికిన ఆయుధాలు విస్మయం పరిచాయి. విద్రోహాలు వేల కిలోల మందు గుండు సామగ్రి, డిటనేటర్స్‌లను మోలప్పురం వరిలో అక్రమ రవణా చేస్తుండగా కేరళ పోలీసులు పట్టుకొన్నారు. ఈ రహదారికి బాధ్యులుగా 50 మంది దుండగులను సమయ స్ఫూర్తితో అరెస్టు చేసిన పోలీసులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వాలి. అంతరంగ భద్రత పైన భారత ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించ కుంటే భవిష్యత్తులో దేశం అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మన నేతలు గ్రహిస్తే మంచిది.

నెల్లూరు -గునుపాటి వేణుగోపాల్

మురికి ప్రాంతాల్లో డ్రైన్లు నిర్మించండి

నెల్లూరు టౌన్‌లో మురికి వాడలు చాలా వున్నాయి. అక్కడ నివసించే వారికి తగిన వసతులు కల్పించాల్సిన బాధ్యత మునిసిపాలిటీకి వుంది. ఈ ప్రాంతాల్లో నివసించే వారికి మరుగు దొడ్లు లేక పోవడం వల్ల రోడ్లనే మరుగు దొడ్లుగా వుపయోగించు కొంటున్నారు. దీనివల్ల పరిసరాల శుభ్రత దెబ్బ తింటున్నది. ఈ ప్రాంతాల్లో పరిపూర్ణ నీటి వసతితో మరుగు దొడ్లు నిర్మించాలి. డ్రైనేజి వసతి లేని చోట సెప్టిక్ ట్యాంకులు కట్టించాలి. ఈ కాలనీల్లో నివసించే చిన్న రోటీఖానాలు నిర్మిస్తే గుడ్డలు వుతుక్కునేందుకు దూరంగా పోకుండా, పనులు చేసుకో గలుగుతారు.

నెల్లూరు -టి.వి. నారాయణ

రక్షణ విషయమై రాజీ పడ కూడదు

పశ్చిమ బెంగాల్‌లోని పురు లియా ప్రాంతంలో భారత భూ భాగంలోకి ప్రవేశించిన విమానం ఒకటి ఆయుధాలు జార విడిచిన వైనం మన దేశ రక్షణ వ్యవస్థలోని లొసుగులను వెల్లడి చేస్తున్నది. జార విడిచిన ప్రమాదకరమైన ఆయుధాలు చూసి ప్రజలు విస్మయం చెందార్లు. వీటికి కుట్ర దీనికి కారణం మన్నది నిర్ధారించాలి. ఈ సంఘటన వల్ల భారత ప్రభుత్వం దేశ రక్షణ పట్ల వ్యవహరిస్తున్న శ్రద్ధ అప్రమత్తతల పై అనుమానాలు రేకెత్తుతున్నాయి.

నెల్లూరు -గునుపాటి వేణుగోపాల్

దురాక్రమణ దారులకు ప్రభుత్వ పట్టాలు!

ఇటీవల మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ల స్థలాల విషయమై వివాద పరమైన ప్రకటన చేశారు. కొంత కాలంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఇల్లు కట్టుకొని వుంటే వారికి ఆ స్థలంలోనే పట్టాలు ఇస్తామని చెప్పారు. పోరంబోకు స్థలాలు ఆక్రమించిన వారికి పట్టాలు ఇవ్వడం సమంజసం కాదు. కాలువ పోరంబోకులు, రోడ్డు మార్జిన్లలో పట్టాలిస్తే కమ్యూనిటీకి ఇబ్బంది. అవాధీనం వుంటే పట్టా లివ్వవచ్చు. కాలువ పోరంబోకులను ఆక్రమించిన వారిని అక్కడి నుండి ఖాళీ చేయించి వూరి వెలుపల స్థలాలు ఇవ్వడం సమంజసం. నెల్లూరులో ఈ పని చేస్తే డ్రైనేజి సమస్య పరిష్కార మవుతుంది. రోడ్డు మార్జిన్లు ఖాళీ చేయించ గల్గితే నెల్లూరును ఒక మోడల్ టౌన్‌గా చేయవచ్చు. ఈ విధాన ప్రకటన విషయంలో ముఖ్య మంత్రి మరో సారి పునరా లోచించాలని మనవి.

నెల్లూరు -టి.వి.నారాయణ

ఎల్.ఐ.సి. వుద్యోగులకు ఈ విధానం తగదు!

లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ వుద్యోగులు ప్రభుత్వం తమ వేతనాలు పెంచ లేదనే కినుకతో వినియోగ దారులను ఇబ్బంది పెడుతున్న తీరు బాగో లేదు. సహాయ నిరాకరణ పేరుతో సీట్లలో కూర్చొని జీతాలు తీసుకొంటూనే డిశంబరు 20 తేది నుండి ఆఫీసుల్లో సిబ్బంది ఏ ఒక్క పని చేయడం లేదు. దీనివల్ల వినియోగ దారులు పడరాని పాట్లు పడుతున్నారు. పాలసీ గడువు పూర్తయిన వారికి, అత్యవసర క్లెయిముల ఆలాకు చెక్కులను వ్రాసి వినియోగ దారులకు పంపకుండా వారి వద్దే అట్టి పెట్టుకొంటున్నారు. అడిగితే తాము సమాధానం చెప్పమని, పై అధికారులను అడగ మంటున్నారు. వారిని అడిగితే వుద్యోగుల సమ్మెను అర్థం చేసు కోమంటున్నారు. ప్రజలు కట్టిన కోట్లాది రూపాయలు జీతాలుగా తీసుకొనే సిబ్బంది తమ హక్కుల సాధన పేరుతో యాజమాన్యానికి, వినియోగ దారులను కూడా ఇబ్బంది పెట్టడం తగదు. పని చేయకుండానే జీతాలు తీసుకోవాలనే దురాశతో వుండే వుద్యోగులకు బుద్ధి చెప్పే విధంగా పనులకు వాగా పెట్టిన దినాలన్నిటినీ సమ్మె దినాలుగా ప్రకటించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం వుదాసీన వైఖరి వినియోగ దారుల పాలిట శాపం కాక ముందే మేలు కోవాలి.

వెంకటగిరి -ఎస్. లక్ష్మినారాయణ

ధర్మచక్రం

(9 వ పేజీ తరువాయి)

మలచిన తీరు పేలవంగా వుంది. కథకు ఏ మాత్రం అతకని కామెడీ ప్రేక్షకుల సహనాన్ని పరీక్షిస్తుంది. కానీ యువ సంగీత దర్శకురాలు శ్రీలేఖ సంగీతంలో సాగే నాలో పాటలు, ప్రకృతి దృశ్యాలను రమణీయంగా చిత్రీకరించిన రవీంద్రబాబు కెమెరాను మినహా చిత్రం గూర్చి చెప్పు కోవడానికి ఏమీ లేదు. కానీ కథ స్క్రీన్ ప్లే రాసుకొన్న దర్శకుడు సురేష్ కృష్ణ చిత్రీకరణలో తనలోని నిరపాన్నంతా ప్రదర్శించి ధర్మచక్రాన్ని సర్దిష చిత్రం చేసారు.

కథలోకి వస్తే రాకేష (వెంకటేష్) కు తల్లంటే (శ్రీవిద్య) అమిత ప్రాణం. ఆమె కోసం ఏదైనా చేస్తాడు. రాజకీయ రంగం ప్రవేశం చేసిన హీరో తండ్రి మహేంద్ర (గిరీష కర్నాడ్) పార్టీలో పెద్ద పదవులు పొందేందుకు పార్టీ అధ్యక్షుడి (రామా నాయుడు) కుమార్తెతో వియ్యం మొందాలను కొంటాడు. కాని రాకేష సురేఖ (ప్రేమ) ను ప్రేమించాడని తెలుసుకొని మండి పడి, తన రాజకీయ పలుకుబడితో ఆ అమ్మాయిని వ్యభిచారం కేసులో ఇరికిస్తాడు. అది భరించలేని అమ్మాయి తండ్రి ఆత్మహత్య చేసుకోవడం, కోర్టు సురేఖకు శిక్ష విధించడంతో ఆమె రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకొంటుంది. ఈ సంఘటనలో తండ్రి ప్రమేయాన్ని తెలుసుకొన్నా, అప్పటి న్యాయవాదిగా న్యాయస్థానంలో కాలు పెట్టిన రాకేష ఎదురు నిలువలేక పోతాడు. అప్పటి నుండి అమ్మతో కలసి తండ్రికి దూరంగా వేరే చోట నివసిస్తుంటాడు. కొన్ని రోజులకు మహేంద్రకు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్సు వస్తుంది. కాని భార్య బిడ్డలను విడిచి, వుంపుడు గత్తెతో వుంటున్నాడనే నిందను రూపు మాపు కొనేందుకు, అమాయక ముఖంతో భార్య శరణు కోరుతాడు. ఆమె భర్త మారిపోయాడని భావిస్తుంది. ఇంతలో కథలో మరో మలుపు తిరిగి మహేంద్ర వుంపుడు గత్తెను అతనే హత్య చేస్తాడు. ఆ కేసును రాకేష వాదించి తనను నిరుదల చేయించాలని వివిధ రకాల వత్తిడులు తెచ్చిన మహేంద్ర సఫలీ కృతుడు అవుతాడు. చివరికి అతని భార్యే, భర్త నిజ స్వరూపం తెలుసుకొని అతని తెంచి ముఖాన కొట్టడంతో కథ ముగుస్తుంది.

చిత్రమంతా హీరో కుటుంబం చుట్టూ తప్ప, సమాజం చుట్టూ ఎక్కడా తిరుగదు. భారీ టైటిల్ కోసం ధర్మచక్రం అని పేరు పెట్టడమే కాని అందులో అదెక్కడా కానరాదు. సమాజం ధర్మం మీద నడుస్తుంది కాబట్టి ఒక భార్య తన తాళి తీసి భర్త ముఖాన కొట్టాలన్పి మించిన ధర్మం లేదని హీరో చేత చివరి సన్నివేశంలో దర్శకుడు ప్రేక్షకులకు నీతిబోధ చేయిస్తాడు. కాని అప్పటికే తలలు వాచి పోయి వున్న ప్రేక్షకులకు ఈ బోధ ఏ మాత్రం బోధ పడిందో ఆ పరమాత్మునికే ఎరుక!

హీరో తల్లి తండ్రుల పాత్రలకు గిరీష కర్నాడ్, శ్రీవిద్య వంటి మంచి నటులను ఎన్నుకొన్నా, వారి నుంచి ఏ మాత్రం నటనను రాబట్టు కోలేక పోయాడు దర్శకుడు. హీరో వెంకటేష్ నటనలో కూడా కొత్తదనం కనిపించదు. కొత్త హీరోయిన్ ప్రేమ, మరో హీరోయిన్ రమ్యకృష్ణ పాటలకే పరిమిత మయ్యారు. చంద్రబోస్, వేటూరి వ్రాసిన పాటల్లో సొగసుచూడ, చెప్పనా, ప్రేమసమీర, ఆగదా ఈ రణం బాగున్నాయి. ఎం.వి.ఎస్. హరనాథ రావు అక్కడక్కడా తన కలానికి పదును పెట్టాడు. విదేశాల్లో మూడచక్కని ప్రదేశాలను ఎంతో చక్కగా కెమెరా మెన్ రవీంద్ర బాబు పాటల్లో చూపించడం ఒక ఎత్తైతే, సాహిత్యం వినిపించే సంగీతాన్ని శ్రీలేఖ అందివ్వడం ప్రశంస నీయం. అన్ని విధాలుగా ప్రేక్షకుల సహనాన్ని పరీక్షించే విధంగా తీసి దర్శక, నిర్మాతలు సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ విలువను దిగజార్చారని చెప్పక తప్పదు.

మేఘమాలా!

గిద్దలూరు గోపాలరావు

వర్షం కురవాల్సిన
హస్త, చిత్త, స్వాతి కార్తెల్లో
వర్షం కురవక పోయినా
నిరాశ చెందనే లేదు
నవంబరు నెలలో
నమ్మకంగా వర్షాలొస్తాయని,
కాని - ఓ మేఘమాలా!
నమ్మక ద్రోహం చేశావు
నిన్ను నమ్మి నష్ట పోయాము
నవంబరులో నిసుగేలా!
డిశంబరు చివర్లోనైనా
అల్లోరిస్తే వమకుంటె
అదీ లేదు, నిరాశే మిగిల్చావు!
వర్షాభావంతో
పంటలు ఎండుతున్నాయి
దాపులు బెంగతున్నాయి
కరువు లక్ష్యప కాటేస్తుందేమో!
రైతు జనం ఆవేదన
ప్రజానీకం ఆక్రందన
పరిస్థితి మహా భయంకరం!
ఈ దారుణం నీకు పట్టనట్టు
నీటుగా నువ్వు క్షణక్షణం
రంగులు మార్చుకుంటూ
రూపురేఖలు దిద్దుకుంటూ
నీలాకాశమంతా నీదేనంటూ
విలాసంగా విహరిస్తున్నావు
బాధ్యత తెలియని ఓ అబద్ధాయీ!
ఆగు... నిన్నే! ఆగు!!
విను-
నీ రూపులో వున్న ద్రవం
నీ అబ్బ సొత్తేమీ కాదు
నువ్వు దోచుకోను, దాచుకోను
మా పొలాల భూతలం మీద
విస్తరించిన మా జలాశయాల్లోని
ఆ నీటి ఆవిరితో
ఆకాశ సీమన పుట్టావు, పెరిగావు
నీ ఆకారంలోని నీరంతా మాది
నీ స్వార్థం వీడి పరమార్థంతో
మా నీరు మాకిచ్చెయ్
వెంటనే, వెనువెంటనే
వర్షంగా కురిసెయ్!
మా కష్టాలు బాపెయ్!

జన సూ



ఆని సూర్యుడు అస్తమించాడు!

నాలుగు దశాబ్దాలకు పైగా తన అద్భుత కళానైపుణ్యంతో, రాజకీయ సమ్మోహన శక్తితో తెలుగు జన హృదయాలను దీప్తిమంతం చేసిన, మర్త్యం దిశ మార్తాండుడి వలె ప్రకాశించిన ఒక తెలుగు తేజం అంతరించి పోయింది.

తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను జగద్విఖ్యాతం చేసి, ఆంధ్ర జనత ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిల్చిన, దివ్య తేజస్సుతో తెలుగువారు నంతటిని కాంతిమంతం చేసిన ఒక తెలుగు వెలుగు చీకట్లో అంతర్ధానమై పోయింది.

నందమూరి తారక రామారావు తిరిగి రాని లోకాలకు తరలి వెళ్లిపోయారు. తనని దేముడిగా భావించి, తనలో తమ అన్నను దర్శించి, తనను తమ హృదయాలలో ప్రతిష్టించుకొని ఆరాధించి, అభిమానించిన కోట్లాది ఆంధ్రులను అనాధలుగా మిగిల్చి హఠాత్తుగా అదృశ్యమై పోయారాయన. జన వాహినిని కన్నీటి వరదలో ముంచి శాశ్వతంగా కనుమరుగై పోయారు.

రామారావు గారు లోలికవ్వడి దిది ఒక మహావ్యక్తి; మహామానిషిత మూర్తి; మహోదాత్త శక్తి! కోటిక, తన



1984 తుఫాన్‌లో అప్పటి ప్రధాని ...
గాంధీ నెల్లూరు వచ్చినప్పుడు స్వాగత...

కావలి వైద్యమే కారణమా?

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గారి హఠాన్మ రణానికి కారణమేమిటి? ఆయన వయస్సు, గత మూడేళ్లుగా అనారోగ్యం, బైపాస్ సర్జరీ, పక్షవాతం స్ట్రోక్ తదితర సమస్య లన్నిటినీ పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఆయన హఠాన్మరణం అర్థం చేసుకో దగినదే. అందులోనూ ఆయనిటీవల కొన్ని రోజులుగా బాగా నలతగా వున్నారు. అందువల్లే గత రెండు నెలలుగా ఇల్లు విడిచి బయటకు రాలేదు. ఏ పర్యటనా చేయలేదు. లక్ష్మీపార్వతి ఒక్కరే రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దడానికి ఫిబ్రవరిలో విజయవాడలో పెద్ద బహిరంగ సభ జరపాలను కున్నారు.

ఈ స్థితిలో ఆయన్ను మరింత ఆరోగ్య వంతుణ్ని చేయడం కోసం లక్ష్మీపార్వతి చాలా తపన పడ్డారు. పార్లమెంట్ ఎన్నికల లోగా చలాకీగా కన్పించ కుంటే ప్రజలు అపార్థం చేసు కొంటారని భయపడి ఆమె పలు వైద్యాలు చేయించారు. దానిలో భాగంగా నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఒక వైద్యుడు మాగ్నెటిక్ థెరపి అనే నూతన వైద్య ప్రక్రియ అమలు చేస్తుండి వాడట. ఈ వైద్య విధానం ఏమిటో తెలియదు; అందు కోసం ఏవి పరికరాలు, మందులు వాడే వారో కూడా తెలియదు. కాని అది ప్రారంభించిన తర్వాత తనకు వళ్లు తేలి పోయినట్లు వుంటున్నదని, అప్పుడప్పుడు లోపలి నుంచి సెగలు క్రక్కుతున్నట్లు అన్పిస్తున్నదని చెప్పే వారట. రెండు, మూడు రోజుల క్రితం కూడా అదే ఫిర్యాదు చేశారట. ఆ వయస్సులో అటువంటి వైద్య ప్రక్రియలు భరించ లేకనే ఆయన హృదయ చలన మాగి పోయిందా? ఏమో!

జనం ముందుకు వచ్చినప్పుడు చలాకీగా కన్పింప చేయడానికి శ్రీమతి లక్ష్మీపార్వతి డాక్టర్ అనిల్ కుమార్ అనే ఒక వైద్యుడి ద్వారా ప్రత్యేక చికిత్స చేయిస్తుండేదని ఒక పుకారు. ఆయన తరచు స్టెరాయిడ్ ఇంజక్షన్లు ఇస్తుండే వారట. అవి దేహ దారుఢ్యాన్ని దెబ్బ తీసి వుంటాయని ఒక సందేహం.

రామారావు గారి మరణ సమయం పట్ల కూడా కొన్ని ప్రశ్నలున్నాయి. ఆయన ఇంట్లో పని చేసే ఒక ఉద్యోగి చెప్పిన ప్రకారం రామారావు గారు నిద్రలోనే మరణించి వుండా లంటారు. రోజూ వేకువన రెండున్నర గంటలకు లేచి, మసాజ్ చేయించుకొని, ఆ తర్వాత వ్యాయామం చేయడం ఆయన అలవాటు. కాని ఆ రాత్రి ఆయనకు మసాజ్ జరగ లేదట. అందువల్ల వ్యాయామం సమయంలో కుప్ప కూలి పోయారన్నది సందేహించ వలసిన విషయం. రామారావు గారిని మొదట చూసింది డాక్టర్ మహాలక్ష్మి. ఆమె లక్ష్మీపార్వతి పర్సనల్ డాక్టర్, ఆమె గైనకాలజిస్ట్. రామారావు గారిని పరీక్షింప చేయడానికి ఆమెను ఎందుకు పిల్చారు? ఆమె చేయ గల్గిన వైద్యం ఏమి వుంటుంది? కార్డియాలజిస్ట్ సోమరాజుకు ఆ తర్వాత చాలా సేపటికి గాని పిలుపు రాలేదు. ఆయన వెళ్లేసరికి ఎన్టీఆర్‌లో ఊపిరి లేదు.

కొడవ 7 పేజీలో



లక్ష్మీపార్వతి తనలో సగమని చెప్పడమే కాదు, అల్లా ప్రదర్శించేవారు కూడా!